Dwaraka

లీడర్

సంచలన వార్తా పత్రిక

Read / Share / Fallow

www.leaderepaper.com

www.facebook.com /leaderramanamurthy/

SANCHALANA VAARTHA PATRIKA LEADER

సోమవారం • 15 జనవరి 2018 ၊ సంపుటి : 20 సంచిక : 169 ၊ ఎడిటర్ : వి.వి.రమణమూర్తి ၊ 8 పేజీలు ၊ వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



భోగ భాగ్యాల వేడుక



- అంబరాన్నంటిన్న భోగిమంటలు
- డూ..డూ... బసవన్నల సందడి
- హరిదాసుల గాన లహరి
- ఆటలపోటీలతో వెల్లువిరిసిన పండగ శోభ

హరిలో రంగ హరి! హరిలో రంగ హరి! అన్న హరిదాసు గానాలు... డూ..డూ బసవన్నల రంకెలు... చిన్నారుల చిందులు.. గొబ్బియల్లో గొబ్బెమ్మల పాటలు.. రోకటి పోట్ల చప్పుళ్ళు... రంగురంగు రంగవల్లులు.... పిండి వంటల ఘుమఘుమలు.. భోగి మంటల వెలుగులు.... భోగి పండ్లు పోసుకునే పిల్లలు... పశువులను కొలిచే ప్రేమలన్నీ సంక్రాంతి సొంతం. ఎప్పుడు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని మాత్రం పుట్టిన ఊరిలో జరుగపుకోవాలనేది ప్రతి ఒక్కరి ఆశ అలా సొంతూరికి వచ్చిన వారితో పల్లెలు కళ కళలాడుతున్నాయి. పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలు మధ్య శుభారంభమయ్యాయి. చలిలో చిమ్మచీకట్లను చీల్చుతూ వెలుగురేఖలు నింపే భోగిమంట చుట్టూ చేరి వెచ్చదనాన్ని ఆస్వాదించేందుకు తెల్లవారు జామునే భోగి మంటలు వేశారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఉత్సాహంగా జరుపుకున్నారు. మహిళలు ఇంటి ముందు రంగరంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. చిన్నారులు పతంగులు ఎగరువేస్తూ సందడిగా గడిపారు. హరిదాసులు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలాచాయి. సంక్రాంతి సంబరాలతో సందడిగా మారింది. రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు, భోగిమంటలు, పిండి వంటలు, బంధుమిత్రుల సందడితో నగరమంతా కళకళలాడింది. అర్ధరాత్రి నుంచే భోగి మంటలు అంబరాన్నంటాయి. ప్రతి చోట యువకులు బృందాలుగా ఏర్పడి కూడళ్లలో మంటలు వేశారు. మరోవైపు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి పిండివంటలు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఆదివారం

మిగతా 2లో ▶

డుం..డుం... గంగిరెద్దు దాసరొచ్చాడు



కనుమ విందుకు



- 5 లక్షల కిలోల చికెన్
- రూ.7 కోట్ల లిక్కర్
- కలిసొచ్చిన మంగళ, బుధవారం డిమాండ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పండుగలలో పెద్ద పండుగంటేనే సంక్రాంతి. మూడు రోజుల పండుగ. మొదటి రోజులు శాకాహారం.. మూడో రోజు కనుమ పండుగ నాడు మాత్రం ముక్క పడనిదే సంక్రాంతి పండుగ పరిపూర్ణం కాదు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈసారి కనుమ మంగళవారం వచ్చింది. ఎక్కువ శాతం ప్రజలు అసలైన కనుమ పండుగ జరుపుకోనున్నారు. చికెన్.. మటన్‌కు అధిక ప్రాధాన్యముంటుంది. మాములు రోజులకంటే కనుమ రోజు చికెన్ వినియోగం రెట్టింపు ఉంటుంది. ప్రస్తుతం చికెన్ ధర స్కిన్‌తో కిలో రూ.150 స్కిన్‌లెస్ రూ.175 పలుకుతోంది. మామూలు ఆదివారాల్లో విశాఖ సిటీ, జిల్లాలో లక్ష నుంచి 1.25 లక్షల కిలోల చికెన్ అమ్ముడవుతుంది. కనుమ నేపథ్యంలో అది నాలుగు లక్షల కిలోలకు పెరుగుతుందని అంచనా. మంగళవారం నాటి అమ్మకాలకు జిల్లాలోని కోళ్ల ఫారాలు దాదాపు మూడు లక్షల కోళ్లను సిద్ధం చేశారు. మొత్తంగా ఐదు లక్షల చికెన్ అందుబాటులో

మిగతా 2లో ▶

కమనీయం.. గోదా కల్యాణం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ వరాహలక్ష్మి నృసింహ స్వామి దేవస్థానానికి చెందిన కొండ దిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదా రంగనాథుల

మిగతా 2లో ▶

17న సుప్రీం కోర్టులో ఎనిమిది అంశాలపై విచారణ



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తికి నలుగురు సీనియర్ న్యాయ మూర్తులకు మధ్య సంఘర్షణ నెలకొన్న తరుణంలో రాజ్యాంగ ధర్మాసనం జనవరి 17న ఎనిమిది అంశాలపై విచారణ నిర్వహించనుంది. ఈమేరకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో సమాచారముంచిన అత్యున్నత న్యాయస్థానం

మిగతా 2లో ▶

జల్లి షురూ

దూసుకొస్తున్న ఎద్దులు



చెన్నై : సంక్రాంతి పర్వదినం ఇటు తెలుగు ప్రాంతానికి కోడి పందాలను తీసుకురాగా అటు తమిళ రాష్ట్రానికి జల్లికట్టు తీసుకొచ్చింది. తమిళ నాడులోని మధురైలోగల అవనీయ పురంలో జల్లికట్టు ప్రారంభమైంది. దాదాపు 200 ఎద్దులను రంగంలోకి దించారు. రంకెలేస్తూ పరుగులు తీస్తూ దూసుకొస్తున్న

మిగతా 2లో ▶

కోర్టు వద్దన్నా... కోడే గెలిచింది



అమరావతి : కోర్టు నిషేధించిన కోళ్ళ పందేలను అధికారపార్టీ నేతలే నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అధికారపార్టీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కోళ్ళపందేల్లో పాల్గొంటున్నారు. రాజధాని ప్రాంతం కృష్ణా జిల్లాలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఏకంగా పోలీసులపైనే ఫైర్ అయ్యారు. కంకిపాడు మండలంలోని ఈడ్పుగల్లులో కోడిపందేలు

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్
2

విశాఖపట్నం | సోమవారం 15-1-2018

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

కనుమ విందుకు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుంది. మరోవైపు.. మందు బాబులు లిక్కర్‌తో పాటు మాంసానికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. కనుమ పండుగ మంగళవారం, బుధవారం ముక్కనుమను మందు, ముక్కతో కలిసి మస్తు ఎంజాయ్ చేయనున్నారు. ఫలితంగా లిక్కర్ విక్రయాలు బాగా పెరగనున్నాయి. సాధారణ రోజుల్లో రోజుకు సిటీలోనే రూ.1.50 కోట్లు, జిల్లాలోని రూ.2 కోట్లు విలువైన లిక్కర్ అమ్మకాలు జరుగుతుంటాయి. ఇక మరి కనుమ పండుగకి రెట్టింపు వినియోగం ఉంటుందని అనడంలో సందేహం లేదు. వీటితో పాటు నాటు కోడులు, చేపలు, రొయ్యలు విక్రయాలు భారీగా ఉంటాయి. సంక్రాంతి పండుగ సంబరాల్లో మద్యం, మాంసం విక్రయాలు భారీగా జరుగుతాయి, మద్యం ఏరులై పారుతుంది. ఇలాగుండుగా..మద్యం దుకాణాల యజమానులు రెండు రోజుల ముందే భారీగా స్టాక్ తెచ్చుకుని సిద్ధం చేసుకున్నారు. కావలసిన అంత మద్యం సిద్ధం చేశారు. కక్కుల పండుగ కనుమ, ముకనుమ రోజులు మంగళ, బుధవారమే అసలైన సంక్రాంతి పండగ.

కోర్టు వద్దన్నా... కోడే గెలిచింది

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. గ్రామంలో ఎక్కడా కోళ్ళపందేలు నిర్వహించకుండా పోలీసులు పికెట్లు ఏర్పాటు చేశారు. జనాలు, పందెం రాయళ్ళు పికెట్లను లెక్క చేయకుండా కోళ్ళ పందేలను మొదలుపెట్టారు. దాంతో పోలీసులు అక్కడికి వచ్చి పందేలను అడ్డుకున్నారు. విషయం తెలియగానే బోడె ప్రసాద్ రంగంలోకి దిగారు. వెంటనే అక్కడకు వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పందేలు జరపాల్సిందేనంటూ శాసనసభ్యుడు తెగేసి చెప్పటంతో పోలీసులు ఏమీ చేయలేకపోయారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన ఏలూరు డివిజన్ పరిధిలో సుమారు 700 మంది పందెం రాయళ్ళను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల్లో పెద్ద ఎత్తున కోళ్ళపందేలు జరుగుతున్నాయి. పలుచోట్ల పోలీసులు దాడులు చేసి పందెంబరులను ధ్వంసం చేశారు. కోళ్ళపందేలను అడ్డుకునేందుకు పోలీసులు ముందుజాగ్రత్తగా ఏపీఎస్పీ బెటాలియన్స్ ఏర్పాటు చేయటం గమనార్హం. ఏలూరు డివిజన్‌కు చెందిన 500 మందిపై బైండోవర్ కేసులు పెట్టారు. కోళ్ళపందేలను అడ్డుకునేందుకు పోలీసులు వివిధ ప్రాంతాల్లో 67 పికెట్లు, 10 చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఎక్కడెక్కడ పందెంబరులను ఏర్పాటు చేశారో అక్కడల్లా ప్రత్యేకించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజకీయాలు ఎలాగున్నా కోళ్ళపందేల దగ్గరకు వచ్చేసరికి అధికార, ప్రతిపక్ష నేతలందరూ ఏకమైపోతారు. కాబట్టి కోర్టులైనా, ప్రభుత్వమైనా చేయగలిగేది ఏమీ ఉండదన్నట్లు సాగుతున్నాయి.

జల్లి ఘరూ

(మొదటి పేజీ తరువాయి)

ఎద్దులకు ఎదురెళ్లి వాటిని లొంగదీసేందుకు యువకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జల్లికట్టు అంటే తమిళనాడు ప్రజలకు ప్రాణం అనే విషయం తెలిసిందే. గత ఏడాది నుంచి ఈ క్రీడ నిర్వహణపై సుప్రీంకోర్టులో వివాదం నడుస్తుండగా ప్రత్యేక అనుమతులు తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడను నిర్వహించింది. తాజాగా, ఎలాంటి నిషేధాజ్ఞలు లెక్కచేయకుండానే తమిళనాడులోని పలు గ్రామాల్లో జల్లికట్టును ప్రారంభించేశారు. అనధికారికంగా పలువురు నాయకులు వీటిని ప్రారంభిస్తున్నారు. ఇక, తెలుగు ప్రాంతాలైన చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో కూడా జల్లికట్టును ప్రారంభించారు.

దశలవారీగా రూ.24 వేల కోట్ల రుణమాఫీ చేశాం

సంక్రాంతి శుభాకాంక్షలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి:

రైతు సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తూ దశలవారీగా రూ.24 వేల కోట్ల రుణమాఫీ చేశామని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, తెలుగులోగిళ్లలో ఏడాదంతా ప్రతిరోజూ ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు దేశ, విదేశాల్లోని తెలుగువారికి ఆయన భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పేదవాళ్ళు కూడా సంతోషంగా పెద్దపండుగ చేసుకోవాలన్న ఉద్దేశంతోనే 'చంద్రన్న సంక్రాంతి కానుక'ను పంపిణీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్రాంతి ప్రధానంగా రైతుల పండుగ అని, పంట ఇంటికి చేరిన సందర్భంలో ప్రకృతికి కర్షకులు నివేదించే కృతజ్ఞతల పండుగ అని చంద్రబాబు అభివర్ణించారు. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించే పుణ్యకాలమని ముఖ్యమంత్రి అన్నారు. సాగు వ్యయాన్ని తగ్గించడం, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం, అనుబంధ రంగాలకు ప్రాధాన్యాన్నిస్తూ కోటి ఎకరాల్లో ఉద్యానపంటలు పండించడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటికి చేరిన ధాన్యరాశులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్నాయని చెప్పారు. పట్టిసీమ ద్వారా 3 ఏళ్లలో కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాలలో రూ.18 వేల కోట్ల విలువైన పంట ఇంటికి చేరిందని గుర్తు చేశారు. జీవన సమరంలో ఎక్కడో దూరాన ఉంటూ పెద్ద పండుగ సందర్భాన జన్మభూమికి తరలివచ్చారని, మన కుటుంబ వ్యవస్థ గొప్పదని అన్నారు. ఇటీవల ముగిసిన ఐదో విడత 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రజానీకానికి, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయంలో వృద్ధిరేటు జాతీయస్థాయిలో 2.5శాతం ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 20.6శాతం నమోదవ్వడం విశేషమని, అదీ రాష్ట్రంలో గత ఏడాది 30 శాతం, ఈ సంవత్సరం 12.5శాతం వర్షపాతం తక్కువగా ఉన్నా ఇలాంటి ఫలితాలు సాధించడం మరింత ఉత్తేజాన్ని అందిస్తోందని తెలిపారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. 45శాతం వృద్ధిరేటుతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్‌గా నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని చెప్పారు. అరకోటి సంఖ్యతో దేశంలో మరే రాష్ట్రంలో ఇవ్వనన్ని సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేస్తామని మూడేళ్ల నాడు చెప్పిన మాటల్ని నిజం చేస్తున్నామని, కృష్ణా జలాలతో రాయలసీమలో చెరువులను నింపామని అన్నారు. అనంతపురం జిల్లాలో నిండిన చెరువులను చూస్తే సముద్రాన్ని చూసినంత సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పట్టిసీమ పథకం విజయస్ఫూర్తితో కృష్ణా-గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేస్తామని, మహాసంగమాన్ని సృష్టిస్తామని చంద్రబాబు తెలిపారు.

కమనీయం గోదా కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ఈ ఉత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తిని శ్రీరంగనాథుడిని అలంకరించారు. గోదాదేవిని పెళ్లికూతురుగా ముస్తాబు చేశారు. శ్రీదేవి, భూదేవి ఉత్సవమూర్తులకు విశేష పుష్పాలంకరణ చేశారు. వేద మంత్రాలు, మేళతాళాలు మధ్య ఆలయంలోంచి ఉత్సవమూర్తులను తీసుకొచ్చి వేదికపై ఆశీనింపజేశారు. కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. భక్తులకు స్వామి ఆశీస్సులు, అక్షింతలు అందజేశారు.

అల్లిపురంలో...

అత్యంత వైభోపేతంగా అల్లిపురం వెంకటేశ్వరస్వామి మెట్ట దరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన గోదాదేవి రంగ నాయకుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది.

తెల్లవారు నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవం సంబంధించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వెంకటేశ్వరస్వామికి విశేష, పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గోదాదేవీ రంగ నాయకుల కల్యాణోత్సవ శోభ రమనీయంగా సాగింది. పూజావిధానంలో భక్తులు పాల్గొని తరించారు. ఉత్సవ మూర్తులను అలంకరించారు. ఆలయంలో పల్లికిలో తీసుకొచ్చి కన్నులపండువుగా జరిగిన కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. పూజలో పాల్గొన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

17న సుప్రీం కోర్టులో ఎనిమిది అంశాలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కార్యనిర్వాహక వర్గం ఆ ధర్మాసనంలో సభ్యులుగా ఎవరుంటారన్నది మాత్రం పొందుపర్చలేదు. ఆధార్ చెల్లుబాటుపై 2017 జనవరిలో దాఖలైన వ్యాజ్యంతోపాటు స్వలింగసంపర్కులపై 2013లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యం, శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10 నుంచి 50ఏళ్లలోపు మహిళల నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను రాజ్యాంగ ధర్మాసనం విచారించనుంది. వీటితోపాటు వివాహం ద్వారా మరో మహిళతో సంబంధం కలిగిన పురుషులకు మాత్రమే శిక్ష విధించాలని చెప్పే చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యం సహా క్రిమినల్ నేరాల్లో విచారణ ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధి ఎలాంటి పరిస్థితిలో పదవికి అనర్హుడవుతాడన్న అంశంపై కూడా సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. వీటితోపాటు మరికొన్ని అంశాలపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ నిర్వహించనుండగా సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

జగమే మాయ!



భోగినాటికని బయలుదేరాం..
ముక్కనుమరోజుకైనా చేరుతామో లేదో..!

భోగభాగ్యాల వేడుక



(మొదటి పేజీ తరువాయి)

నుంచి పండుగలో ప్రధాన ఘట్టం మొదలైంది. ఇంటిల్లపాది నూతన వస్త్రాలతో సందడి చేశారు. వివిధ రకాల ఆటల పోటీలతో పండగ శోభ వెల్లివిరిసింది. సాయంత్రం భోగి కల్యాణాలు గోదాదేవి కల్యాణం నేత్రపర్వంగా జరిగాయి. పెద్దలు, చిన్నారులు తలపై భోగిపళ్లు వేసి నిండూ, నూరేళ్లు చిరంజీవులుగా ఉండాలని ఆశీర్వదించారు. భజన బృందాలు మేలు కొలుపు నిర్వహించారు. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదా దేవి కల్యాణం వేడుకగా జరిగింది. మకర సంక్రాంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నగరంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించనున్నాయి. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ శక్తి మేర పండగను ఘనంగా చేసుకున్నారు.



మకర సంక్రాంతి... ఇంటింటా కాంతి: ఈ పండుగను ఉత్తరాయన పుణ్యకాలంగా చెప్పుకుంటారు. పురాణ గాథ ప్రకారం బలి చక్రవర్తికి విష్ణుమూర్తి ఒక రోజు భూగోళాన్ని పరిపాలించడానికి నిర్దేశించిన కాలం మకర సంక్రాంతి. కూష్మాండం దానం ఇచ్చిన వారికి భూగోళాన్ని దానం చేసినంత ఫలితం అందుతుందని భక్తుల నమ్మకం. ధనుర్మాసం అంతా వారి నామస్మరణతో హరిదాసులు ఇంటింటికీ తిరిగి వారిచ్చే ధాన్యం, వస్త్రాలు తీసుకునేందుకు చేసే దీక్షా విరమణ సంక్రాంతి రోజు జరుగుతుంది.

కనుమ... మహిమ : ఇది పశువులకు కృతజ్ఞత చెప్పుకునే పండుగ, పశువులకు, వాటి కొమ్ములకు రంగులు వేసి వస్త్రాలతో అలంకరిస్తారు. గోపూజకూడా చేస్తారు. కనుమ నాడు ఎక్కువ మంది మాంసాహారం భుజిస్తే మరికొందరు మినుముతో పిండి వంటలు తింటారు.

ఎక్కడెక్కడ ఎలాగంటే: ఈ పండుగను మనదేశంలోనే కాక బర్మా, నేపాల్, థాయ్‌లాండ్ దేశాల్లో కొందరు జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటకలో సంక్రాంతి పేరుతో తమిళనాడులో పొంగల్ అని, అస్సాంలో బోగలిబిహుఅని, పంజాబ్‌లో లోహరి రంగోలి అని, రాజస్థాన్‌లో ఉత్తరాయన్ అని, మహరాష్ట్రలో తిల సంక్రాంతి అనే పేర్లతో పండుగ జరుపుకుంటారు.

సంచలన వార్తాపత్రిక లీడర్ విశాఖపట్నం సిటీ

విశాఖపట్నం సోమవారం 15-1-2018

16న బౌద్ధుల ధమ్మ మహాసభ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 16న అనకాపల్లి బుద్ధుని కొండవద్ద బౌద్ధమేళా, ధమ్మ మహాసభను నిర్వహిస్తున్నట్టు సమాఖ్య కార్యదర్శి వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీ ముత్తం శెట్టి శ్రీనివాసరావు హాజరుకానున్నట్టు ఆయన తెలిపారు. ఉదయం 11గంటలకు బౌద్ధ పతాకావిష్కరణ, శాంతియాత్ర నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

మత్స్యకార ఘోష వినపడద

○ 19రోజుకు చేరిన దీక్ష ○ మత్స్యకార ఎస్టీ సాధన సమితి



ధర్నా చేస్తున్న మత్స్యకార నాయకులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: తెలుగు సాంప్రదాయ పండుగను కూడ పక్కనపెట్టి న్యాయమైన డిమాండ్‌కోసం గత 19 రోజులుగా తాము చేస్తున్న ఘోష వినపడటం లేదా అని మత్స్యకార నాయకులు ప్రభుత్వం పై మండిపడ్డారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి ఆదివారం జరుగుతున్న 19వ రోజు దీక్ష మూగి శ్రీనువాస్ అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు నాయకులు మాట్లాడు తూ భోగి పండుగను కూడా నిర్వహించుకోకుండా మత్స్యకారులంతా నల్ల కండువాలు వేసుకుని నిరసన తెలుపుతున్నామన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు మ్యానిఫెస్టోలో తమని ఎస్టీలో చేర్చుతామని అంశాన్ని మాత్రమే అడుగుతున్నామని అన్నారు. గొంతెమ్మకోర్కెలు ఏమీ కోరడం లేదని అన్నారు. మత్స్యకారులందరూ టీడీపీకి ఓటు వేసి గెలుపించుకున్నామని, ఇప్పుడు తమకు అన్యాయం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీను నిలబెట్టుకుని మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. కుటుంబం సభ్యులతో సహా ఈ నిరహారదీక్షలో కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోలాగురువులు, గరికిన గౌరీ, పేర్లవిజయచంద్ర, మత్స్యకార ఎస్టీ సాధన సమితి కన్వీనర్ మూగిశ్రీరామమూర్తి, మాజీకార్పోరేటర్ మత్స్యకార నాయకుడు బుద్దా నీలకంఠం, మాజీ సర్పంచ్ బి. కొండబాబు, బర్రి కొండబాబు, పీసీ అప్పారావు, కంటుముచ్చు తాతారావు, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, గంటా నూకరాజు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

○ తెలుగు సంప్రాదాయాన్ని పరిరక్షించుకోవాలి

○ హాజరైన కలెక్టర్ ప్రవీణ్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రాచీన తెలుగు సాంప్రదాయాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సాంస్కృతిక కళామండలి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వుడా చిల్డ్రన్ థియేటర్‌లో ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హాజరై ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. గిరిజన సాంప్రాదాయాల్లో ఒకటైన దింసా నృత్యాలలో కలెక్టర్, ఎమ్మెల్యేలు కళాకారులతో పాటు నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నారు. తప్పెటగుళ్ళు, గంగిరెద్దులాటలు, సంక్రాంతి ముగ్గులు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాంస్కృతిక సాంప్రదాయాలు అనేవి మానవజీవితంలో ఒక భాగమని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని గౌరవించుకోవాలని వెల్లడించారు. వాటితో పాటు సంస్కృతి కళారూపాలైన వివిధ జాతుల నృత్యాలు, అలవాటు తదితరవన్ని మానసిక ఉల్లాసం కల్గిస్తాయని చెప్పారు. ప్రతి ఏటా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఉగాదితో పాటు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. అన్ని జిల్లాలుకు 13 కోట్ల 50 లక్షల గ్రాంట్ వచ్చిందని, దానిలో ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి పండుగలు అత్యంత వైభవంగా జరుగుతూవుంటాయని అన్నారు. తెలుగు సాంప్రదాయాల పండుగల్లో సంక్రాంతి పెద్దపండుగగా పట్టణాలు నుండి పల్లెలకు వెళ్తారన్నారు. గ్రామీణ వాతావరణం తలపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో సంక్రాంతి పండుగ నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ గ్రాంట్‌ను విడుదల చేశారన్నారు. అలాగే ప్రజలందరికి ఉచిత చంద్రన్న కానుకలను పంపిణీ చేశారన్నారు. ప్రజల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

నా భార్యను బతికించండి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విజయకుమార్

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కిడ్నీ వ్యాధితో భాదపడుతున్న తన భార్యకు చికిత్సకుఅవసరమైన దానం చేసి ఆపన్న లు బతికించాలని బాధిత భర్త పుల్లెల విజయకుమార్ కోరారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్కయ్యపాలెం రామచంద్రనగర్‌లో జీవనం సాగిస్తున్నామని, గతంలో రెండు కార్లు వుండేవని, వాటితో ట్రావెలింగ్ పెట్టుకుని జీవనం సాగించేవాళ్ళమని వెల్లడిం చారు. అవి, ఆస్తులు అమ్ముకుని 20లక్షల వరకు తన భార్యకొచ్చిన కిడ్నీవాధికి ఖర్చుపెట్టానన్నారు. ఇంకా దయాలసిస్, అపరేషన్‌కు 20 లక్షల వరుకు పడతా యని, ఆరిలోవ పినాకిల్ డాక్టర్లు చెప్పారన్నారు. ప్రభుత్వం నుండి తెల్లకార్డుకు గత జన్మభూమిలో పెట్టానని, కాని రెండు కార్లు వున్నాయని నేపంతో రేషన్‌కార్డు కూడ రద్దుచేశారన్నారు. అవి వైద్యఖర్చులుకు ఎప్పుడో అమ్మివేసానని, దాని కారణంతో కార్డు రద్దు చేశారన్నారు. దాతలు దయుంచి వైద్యఖర్చులకు సహాయం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఆర్థిక సహాయం తోడ్పడువారు స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు 20072722127 శ్రీకాకుళం, రామకృష్ణ బ్రాంచ్ లేదా మొబైల్ నెంబర్ 97037 84077 సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో బాధితురాలు పీవీ దేవీ పాల్గొన్నారు.


పట్టుదలకు ప్రతీక భోగి పండుగ

న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ బేగం



విశాఖసిటీ, న్యూస్‌లీడర్: పట్టుదలకు ప్రతీకగా భోగి పండుగను నిర్వచంచు కోవచ్చునని,గోదాదేవి 30రోజులు వ్రతంచేసి శ్రీనాధుడిని దక్కించు కున్నందుకు ఈ పర్వదినాన్ని పండుగా చేస్తున్నారని తనకికూడా ఇప్పుడే తెలిసిందని జిల్లాొండవ అదనపు న్యాయమూర్తి శ్రీమతి షమ్మిపర్వీన్‌బేగం అన్నారు. ఆదివారం బీచ్‌రోడ్డులో వున్న నేచర్‌క్యూర్‌అసుపత్రి అవరణలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్‌కాడమీ,నెహ్రూయువకేంద్ర, జిల్లా యువజనసర్వీసుల శాఖ, జిల్లాన్యాయసేవాధికారసంస్థ సంయుక్తంగా శ్రీస్వామివివేకనంద155వ జయంతోత్సవాలు,జాతీయ యువజనోత్సవాలు సందర్భంగా భోగి పండ్ల పండుగ బొమ్మలకొలువు కార్యక్రమాన్ని నిర్వహిం చారు .సుమారు50మంది పిల్లలకు హారతులిచ్చి,భోగిపళ్ళువేసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమె మాట్లాడుతూ పట్టుదలతో చేస్తే సాదించలేనిదంటూ లేదన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ ప్రతి జీవరాసి కలిసివుండాలని,మనుషులంతా కలిసిమెలసి వుండాలని ఈబొమ్మల కొలువు రుజువు చేసిందన్నారు.కక్షలు కార్పణ్యాలుతో కోర్టుతగవులు పడొద్దన్నారు. గాయత్రి వెల్ఫేర్‌కల్చరల్ యూత్‌కాడమీ వ్యవస్థాపకుడు, జాతీయ అవార్డులగ్రహీత అర్ రవికుమార్ మాట్లాడుతూ ఈపండుగను గత 30సంవత్సరాలుగా ఇదే తరహాలో నిర్వహిస్తున్నా మన్నారు.ప్రజలంతా సుఖశాంతులతో కలసిమెలసి వుండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కేజీహెచ్ ఫుల్‌టైం ఇన్‌చార్జ్ సూపరెండెంట్ డాక్టర్ ఏ కృష్ణమూర్తి,నేచర్‌క్యూర్ ఆసుపత్రి వైద్యులు ఎస్ శ్రీలక్ష్మీ, లక్ష్మనారాయణ, విజిలెన్స్ విశ్రాంత డిఎస్‌పీ రంగబాష్యం తదితరులు పాల్గొన్నారు.







భోగి పండగ సందర్భంగా ఆదివారం ఉదయం నగరంలో పాండురంగాపురం, బీచ్‌రోడ్డు ప్రాంతాల్లో కమ్మేసిన పొగ - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మించాలి

'గేమ్ ఓవర్' పోస్టర్ ఆవిష్కరించిన స్వరూపానందేంద్ర స్వామి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న స్వరూపానందేంద్ర స్వామి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సమాజాభివృద్ధికి ఉపయోగ పడే లఘు చిత్రాలను నిర్మించడం ఎంతో అభినందనీయమని విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిజీ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పెందుర్తి చిన ముషిడివాడలో గల శారదాపీఠంలో ప్రముఖ రచయిత, లఘు చిత్ర దర్శకుడు రూపొందించిన "గేమ్ ఓవర్" లఘు చిత్రానికి సంబంధించిన పోస్టర్ ను స్వామిజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, లఘు చిత్రం దర్శకుడు సత్యాడ నరసింగరావు, నటుడు, సీనియర్ పాత్రికేయులు రామ కృష్ణ మహా పాత్రో, అవంతి కంప్యూటర్స్ డైరెక్టర్ కె.ఎస్.ప్రకాష్, అంబేద్కర్ యువజన సేవా సంఘం కార్యదర్శి ఎస్.వి.వి.కె. మూర్తి పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌తో వినియోగదారులకు లాభదాయకం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: మల్టీ బ్రాండ్ ఫిజటల్ ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ క్లిక్ డాట్ కామ్‌తో మరోమారు వినియోగదారులను తమ టాటా క్లిక్ లగ్జరీ సీజన్ ముగింపు అమ్మకాలను చేపట్టిందని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వికాస్ పురోహిత్ పేర్కొన్నారు. ఈ బ్లాక్ సేల్ వినియోగదారులకు అత్యుత్తమ వైబ్‌సైట్‌తో వినియోగదారులకు ఇప్పుడు పూర్తిస్థాయిలో బ్రాండ్ వాటి ఆఫరింగ్స్‌ను అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకమైన బ్రాండ్‌లతో అత్యద్భుతమైన రాయితీలను అందించడంలో ప్రామాణికమైన అనుభవాలను అందిస్తుందని తెలిపారు.



అగనంపూడి బీసీకాలనీకి చెందిన ఈగల పోలమ్మ అనే వృద్ధురాలికి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేస్తున్న స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సీఐ టి.లక్ష్మి చిత్రంలో బలిరెడ్డి సత్యనారాయణ, తదితరులు

- న్యూస్‌లీడర్, అగనంపూడి.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : 24వ వార్డు ఫిషింగ్ హార్బర్ దరిలోగల బాలవికాస్ ఫౌండేషన్ బ్రిడ్జి స్కూల్ ఆవరణలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలకు పలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు నరవ ప్రకాశరావు మాట్లాడుతూ సంక్రాంతి ప్రత్యేక పండగని ఈ పండగ ప్రాముఖ్యతను వివరిస్తు మనకు సొంతమైన సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలచే గాలిపటాలు ఎగురవేయించారు. పోటీల్లో పాల్గొన్న వారందరికి ప్రోత్సాహిక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం మాజీ కార్యదర్శి పక్కి కొండబాబు, 24వ వార్డు మత్స్య సంక్షేమ సంఘం సభ్యుడు పిళ్లా నూకరాజు, కుమారి అనూషా, మహాలక్ష్మి,పాల్గొన్నారు

కోళ్ళు, పొట్టేళ్ల పందాలను అడ్డుకోండి

- ఆరిలోవలో సెక్షన్ 144ను అమలు చేయాలి
- వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తి యాదవ్



దాబాగార్డెన్స్,న్యూస్‌లడర్: రాష్ట్రంలో కోళ్ళు, పొట్టెలు పందాలను నిషేదించిన హైకోర్టు ఆదేశాలు మేరకు ఆరిలోవ స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలని వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పీతల మూర్తి యాదవ్ కోరారు. ఆదేశాలు విరుద్ధంగా జరుగుతున్న ఈ పందాలపై కొంది స్థాయి అధికారులకు సమాచారమున్న తెలియనట్లు వ్యవహివరించడం సరికాదన్నారు. ఈ ఏదాది సంక్రాంతి వేడుకల్లో పాత కథే పునరావృతం అవుతుందన్నారు. 16వ తేది వరకు సెక్షన్ 144 సిఆర్‌పీసీ అమలులో వుంటుండగా సెంట్రల్ జైలుకి సమీపాన కృష్ణారాయపురంలో ఈ పందాలు నిర్వహిణపై ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనికోసం ఆరుఎకరాల స్థలాన్ని ట్రాక్టర్లుతో చదును చేస్తున్నరని వెల్లడించారు. స్థానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, సందీప్, సోనా ప్రసాద్ తదితర సార్థ్యంలో ఈ పోటీల సన్నహాలు జరగుతున్నాయని స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారన్నారు. ఈ పందెలా కారణంగా చుట్టుపక్కల సామాన్య ప్రజల జూదాలబారిన పడుతున్నారన్నారు. ఈ విషయంపై పోలీసు కమిషనర్, డీసీపీలకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పందాలకు సిద్ధమవుతున్న నిర్వహకులును అరెస్టు చేసి, కార్యక్రమాలును అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తూర్పు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతివాసంతీ కల్చరల్ అవార్డుల వేడుక

○ జగన్నాథరావు సేవలు మరువలేనివి

○ సెంచూరియన్ వీసీ జీఎస్ఎన్ రాజు



జీఎస్ఎన్ రాజును సన్మానిస్తున్న స్వాతి వాసంతీ సభ్యులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కళలను ప్రతి ఎటా బతికించేందుకు జగన్నాథరావు చేసిన సేవలు, కార్యక్రమాలు మరువలేనివని ఆచార్య జిఎస్ఎన్ రాజు అన్నారు. కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు స్వాతి వాసంతి కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు, దివంగత ఏవీ జగన్నాథరావు పట్నాయక్ ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంక్రాతి కళా పురస్కారాల వేడుకలను వారి కుటుంబ సభ్యులు ఆదివారం వైశాఖి జల ఉద్యానవనంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెంచ్యూరియన్ ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మన ప్రాచీన కళలను, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు జగన్నాథరావు ప్రారంభించిన కార్యక్రమాలు వారి కుటుంబసభ్యులు కూడా చేయడం అభినందనీయమన్నారు. సంక్రాతి పండుగ ఉత్సవాలును విశాఖలో అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలు, కళాకారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నా యన్నారు. అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన కళాకారులు, కవులు, రచయితలును సేవాసంస్థల ప్రతినిధులను ముఖ్యఅతిధులు సత్కరించారు. కుటుంబసభ్యులు మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని, కళాకారులును ఎప్పుడు ఆయన ప్రోత్సహించడంలో ముందుండేవారన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఎటా ఈ సంక్రాంతి సంబ రాలును నిర్వహిస్తామని తెలియ జేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా రంగస్థల నటులు పి. రాజేంద్రప్రసాద్ వహించారు. ఈ వేడుకల్లో జెసీ సంఘ నాయకులు పి. ఉమామహేశ్వరరావు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డీఎస్ఎన్‌వీ ప్రసాద్‌బాబు, జిల్లా సాంస్కృతిక మండలి సభ్యులు కొసనా, అధిక సంఖ్యలో కళాకారులు, అవార్డు గ్రహితలు పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం



కూలిన ఇంటి పైకప్పు

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: గోపాలపట్నం 68వ వార్డు నేతాజీ వీధిలో పెనుప్రమాదం తప్పింది.ఆదివారం తెల్లవారుజామున స్థానికంగా నివాసం వుంటున్న పి.వరప్రసాద్ ఇంటి స్లాబ్ కూలిపోయింది.అదృష్టవసాత్తు భోగి పండుగ కావడంతో ఉదయాన్నే కుటంభీకులంతా బయటకు వచ్చేసారు.ఈ ప్రమాదంలో వరప్రసాద్ రెండో కుమారుడు గుణశేఖర్‌కు చిన్నచిన్న గాయాలు మినహా పెద్దప్రమాదమేమీ జరగలేదు. భగవంతుడి దయవల్ల మృత్యువత నుంచి తప్పించుకున్నామని కుటుంభీకులు ఆవేదనతో తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం

ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు పుష్యమాసం బహుళపక్షం

బహుళ చతుర్దశి (మర్నాడు సూ.ఉ.ముందు) తె.5:12 వరకు
మూల సా 4:08 వరకు
వర్జ్యం రా. 2:20 నుండి 4:08 వరకు
దు.ము: మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ. 7-52 నుండి 9-24 వరకు


సోమవారం 15-1-2018

శాస్త్రీయతను నిర్ధారించాలి

భూమి సూర్యుడు చుట్టూ తిరుగుతోందని చెప్పినందుకు పూర్వం ఓ శాస్త్రవేత్తకు ఉరిశిక్ష విధించారు. ఏలినవారి మత విశ్వాసాలకు అది భిన్నంగా ఉందని శాస్త్రవేత్తపై అభియోగం. ఇది సత్యాన్ని సత్యంగా అంగీకరించలేని మౌఢ్యం. ఇది ఎప్పుడో వందల ఏళ్ళకి మునుపటి సంఘటన. ప్రపంచం ఇంత అభివృద్ధి చెందాక కూడా ఇలాంటివి ఎక్కడైనా జరుగుతాయా అంటే ఒక్క మన దేశంలోనే అని చెప్పొచ్చు. ఆశ్చర్యంగా ఉన్నా ఇది వాస్తవం. అయితే మనదేశంలో ఈ మౌఢ్యం మరో దిశగా నడుస్తోంది. జనానికి పనికొచ్చే ఏదేనా విషయం ప్రతిపాదనకు వస్తే, దాని వాస్తవికతను, శాస్త్రీయతను రుజువు చేసే దిశగా జరగాల్సింది పోయి ప్రయాణం మరోలా సాగుతుంది. ప్రయోజనాలు ఉన్నాయని చెప్పినంత మాత్రాన దేనిని గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదు. కాని నిర్ధారించుకోవలసిన అవసరం మాత్రం ఏంతైనా ఉంది. ఇవేవీ కాకుండా అనవసర కారణాలతో, వృధా కాలయాపనతో దానిని వ్యతిరేకించడం మౌఢ్యం కాక మరేమౌతుంది? ఇటీవల కాలంలో గో ఆధారిత వైద్యం, వ్యవసాయం వంటి భారతీయ ప్రాచీన సాంప్రదాయ విధానాలు ప్రముఖంగా వినపడుతున్నాయి. గోవుల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివిధ పరిశోధనల్లో తేలింది. గో ఉత్పత్తులతో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం చేయవచ్చని నిరూపించారు. మొండి వ్యాధులను పోగొట్టే ఔషధాలు కూడా తయారుచేయవచ్చని పరిశోధనల్లో వెల్లడయ్యింది. ఒక్కమాటలో చెప్పాలంటే దేశం ఎదుర్కొంటున్న రెండు అతి పెద్ద సవాళ్ళకు వీటి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నమాట. ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపడితే ఈ రంగాల ముఖచిత్రం మారిపోతుంది. అంతేకాక దేశ ఆర్థిక వ్యవస్థ మీద మంచి ప్రభావం పడుతుంది. ఇటువంటి ఒక అంశంపై ప్రతిపాదనలు వచ్చినప్పుడు ప్రభుత్వం త్వరితగతిన స్పందించి ఆ దిశగా చర్యలు ప్రారంభించాలి. సుమారు మూడు దశాబ్దాల క్రితమే ఈ అంశానికి సంబంధించిన ప్రతిపాదనలు వచ్చినా ప్రభుత్వ పరంగా ఎటువంటి పురోగతీ లేదు. వాస్తవానికి మనదేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. రైతులు నకిలీ విత్తనాలతో మోసపోతున్నారు. ఎరువులు, పురుగుమందులకు పెట్టుబడులు పెట్టలేక అప్పుల పాలవుతున్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ, కనీస ఆదాయం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువులపై రాయితీ ఇవ్వడంతో ప్రభుత్వంపై పడుతున్న భారం మళ్ళీ ప్రజలే మోయవలసి వస్తోంది. గో ఆధారిత వ్యవసాయం ద్వారా, కనీస పెట్టుబడి కూడా లేకుండా అధిక దిగుబడులను ఇచ్చే పంటలను పండించే విధానాన్ని ప్రయోగాత్మకంగా మొదలుపెట్టారు. తరువాత కాలంలో అది వాణిజ్య పరంగా కూడా జరుగుతూ లాభాలు ఆర్జించి పెడుతోంది. అయితే దేశం మొత్తం మీద సాగులో ఉన్న భూమిలో ఇంతవరకు 1.7 శాతం మాత్రమే ప్రకృతి వ్యవసాయం విస్తరించింది. రసాయన ఎరువులతో పండిన పంటల కంటే మార్కెట్లో ఎన్నో రెట్లు అధికంగా ధర పలుకుతోంది. అయినా ఇప్పటికీ ఆ విధానానికి శాస్త్రీయత లేదనే అంశం మీదే వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇక వైద్య రంగం గురించి ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. ఆదాయంలో సగానికి పైగా రోగాలకే ఖర్చు చేయవలసి వస్తోంది. మధ్య తరగతి వారికి ఏదైనా రోగం వస్తే ఆస్తులు అమ్ముకున్నా నయంకాని పరిస్థితి. కార్పోరేట్ ఆసుపత్రులు ప్రజల ఆరోగ్యంతో వ్యాపారాలు చేస్తూ కోట్లు గడిస్తున్నాయి. పేదవారిని ఆదుకోవడానికి ప్రభుత్వం వివిధ పథకాల కింద కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తోంది. అయితే గో ఆధారిత వైద్య విధానం మంచి ఫలితాలను ఇస్తోందని వెల్లడవుతోంది. ఇతర వైద్య విధానాలతో నయం కాని మొండి వ్యాధులు సైతం పంచగవ్య విధానంతో మటుమాయం అవుతున్నాయని పలువురు చెబుతున్నారు. అన్నిటికీ మించి ఇది అత్యంత సురక్షితమైన విధానమని, దీని వల్ల ఎటువంటి చెడు ఫలితాలు ఉండవని పంచగవ్య వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే రోగాలకు ఇక్కడ వందల్లో ఖర్చుపెడితే చాలని పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించాలి. విస్తృతంగా పరిశోధనలను నిర్వహించి, శాస్త్రీయతను నిర్ధారించాలి. గో ఆధారిత వ్యవసాయం, వైద్యం శాస్త్రీయంగా ధృవీకరించబడి, వీటివలన ఎటువంటి చెడు ప్రభావాలు లేవని తేలితే వీటిని అమలు చేసేదిశగా ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలి. అలా కాకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ ఉండడం సరికాదు. అంతా సవ్యంగా జరిగి, గో ఆధారితమైన ఈ రెండు అంశాలు మంచి ఫలితాలను ఇస్తే మనదేశంలో ప్రస్తుతం ఉన్న రెండు అతి పెద్ద సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణ చొరవ ఎంతైనా అవసరం.

పొట్ట కొడుతున్న ప్లాస్టిక్ పతంగులు

మన దేశాన్ని ముంచెత్తుతున్న చైనా వారి 'ప్లాస్టిక్ పతంగ్'లు 'వాణిజ్య ప్రపంచీకరణ' - గ్లోబలైజేషన్ - దురాక్రమణకు సరికొత్త ప్రతీకలు. 'పతంగ్'- గాలిపటం - ఎగరవేయడం అనాది సంప్రదాయం, ప్రకృతిని పూజించే మాధ్యమం! ప్రకృతి ఆరాధన వేద సంస్కృతి, ప్రకృతిని పరిరక్షించడం సనాతన హైందవ జాతీయ సంస్కారం.. పుట్టను, చెట్టును, చెరువు గట్టును, కొండ గుట్టను, అడవి మిట్టను పూజించడం ప్రకృతి కంటే మానవుడు సృష్టి కంటె సమాజం భిన్నం కాదన్న సహజ వాస్తవానికి యుగయుగాల ధ్రువీకరణ! మకర సంక్రాంతి పండుగ ఈ ప్రకృతి సమారాధనతో ముడివడిన స్వజాతీయుల సమష్టి అంతరంగం.. విశ్వప్రస్థాన పథంలో పునరావృత్తం అవుతున్న సమోజ్జ్వల ఘట్టం, పగటి నిడివిని పెంచి ఉత్తరార్ధ గోళాన్ని వెలుగులతో ముంచెత్తగల ఖగోళ విప్లవం.. సృష్టిగత వాస్తవాలను జీవన సంప్రదాయాలుగా మలచుకున్న భారతీయులు అందువల్లనే ప్రకృతిని ఆరాధిస్తున్నారు. మకర సంక్రాంతికి మొక్కులిడుతున్నారు. గాలిపటం ఈ భక్తివ రూపం, అనురక్తివ కేతనం! కానీ చైనా నుంచి కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతున్న ప్లాస్టిక్ గాలిపటాలు ఈ సహజత్వానికి ఛిద్రాలను పెడుతున్నాయి! ఆకాశానికి కన్నాలను పొడుస్తున్నాయి, గగనచరాలైన జీవులను గాయపరుస్తున్నాయి.. ప్రకృతిని పరిమార్చుతున్నాయి!. నూలుతో తయారైన 'పటం'తోను, వృక్ష నిర్యాసములతోను, కలపతోను తయారైన 'కాగితం'తోను మన దేశంలో గాలిపటాలు తయారయ్యాయి, తయారవుతున్నాయి! కానీ రెండు మూడేళ్లుగా చైనా నుంచి 'ప్లాస్టిక్' గాలిపటాలు - పతంగ్‌లు - దిగుమతి అయిపోతున్నాయి! మన దేశంలోని కుటీర పరిశ్రమలలో తయారవుతున్న గాలిపటాలకు గిరాకీ తగ్గిపోతోంది. . 'భారత్‌లో నిర్మించండి'' అని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారానికి విచిత్ర వికృత వ్యతిరేక నేపథ్యం చైనా వారి 'ప్లాస్టిక్' గాలిపటం.. భాగ్యనగరంలోని ధూల్‌పేట ప్రాంతంలో తరతరాలుగా గాలిపటాలను తయారుచేస్తున్న 'కుటీర' యజమానులు కార్మికులు రెండేళ్ళుగా తమ ఉత్పత్తులను యాబయి శాతానికి పైగా తగ్గించేశారట! గాలిపటాల ఉత్పత్తిలో అగ్రగామి అయిన గుజరాత్‌లో కూడా ఈ కుటీర పరిశ్రమలను చైనా గాలిపటం కూల్చివేస్తోంది.గాలిపటాలను ఎగురవేయడానికి అవసరమైన 'సూత్రం' - దారం - మాంజా - కూడా 'నూలు'తో తయారుకావడం మన దేశపు సంప్రదాయం. ప్రాకృతికమైన 'పత్తి'దారం ప్రకృతికి సుఖకరమైన స్పర్శను కలిగిస్తోంది. కానీ పదేళ్లకుపైగా చైనా నుంచి దిగబడుతున్న 'ప్లాస్టిక్ మాంజా'తో గాలిపటాలను ఎగురవేస్తున్నారు. ఈ దారం 'స్పర్శ'తో చిన్నారుల చేతులకు వేళ్లకు గాయాలవుతున్నాయి. విష రసాయన పూరితమైన ఈ 'ప్లాస్టిక్' దారం పక్షులను తాకిన వెంటనే అవి ప్రాణాలను కోల్పోతున్నాయి. ! ఈ దారాన్ని 'గాజుపొడి'తో పదును పెడుతుండడంవల్ల పక్షుల గొంతులను మానవ దేహాలను గాయపరుస్తోంది. కానీ ఈ 'నిషేధం' తరువాత కూడా ఈ చైనా దారం దేశమంతటా తెగ అమ్ముడు పోతోందట. 'నిషేధం' తరువాత కూడా చైనా దారాన్ని విరివిగా మన జనాలు కొంటుండడానికి కారణం చైనా దారం 'కారుచౌక'గా లభిస్తుండడం! కేంద్ర ప్రభుత్వం ఈ దారం దిగుమతిని నిషేధించినపుడు మాత్రమే 'జాతీయ హరిత న్యాయ మండలి' ఆదేశం అమలు జరుగగలదు! ఏది చైనా దారం? ఏది స్వదేశీయ సూత్రం? అన్న విజ్ఞాన వివక్ష చిన్నపిల్లలకు వారి తల్లిదండ్రులకు లేదు. అందువల్ల ఏది తక్కువ ధరలకు లభిస్తే దాన్ని కొంటారు! అందువల్ల చైనా గాలిపటాల, చైనా దారాల దిగుమతిని ప్రభుత్వం నిషేధించాలి! 'నిషేధం' తరువాత కూడా 'దొంగ రవాణా' మాధ్యమంగా చైనా దారాలు, గాలిపటాలు దొరబడకుండా నిఘా పెరగాలి నిరోధించాలి!వాణిజ్య ప్రపంచీకరణ ద్వారా వివిధ దేశాల 'స్వతంత్ర సార్వభౌమ రాజ్యాంగ వ్యవస్థలు' చెరిగిపోవాలని, సరిహద్దు సమసిపోయి ప్రపంచమంతా 'పుడమి పల్లె' - గ్లోబల్ విలేజ్ -



గా ఏర్పడాలని పాశ్చాత్య సంపన్న దేశాలు 1990వ దశాబ్దిలో ప్రచారం చేశాయి! ''ప్రవర్ధమాన దేశాలలో మాత్రం ప్రభుత్వాలు ప్రజలకు ఉత్పత్తిదారులకు ఎలాంటి 'రాయితీ'లు - సబ్సిడీలు - కల్పించరాదు''- ఇదీ వాణిజ్య ప్రపంచీకరణ మాయాజాలంలోని ప్రధాన 'సూత్రం'! ఈ 'సూత్రం' సంపన్న దేశాలకు సమానంగా వర్తించాలి, 'ప్రపంచ వాణిజ్య సంస్థ' - వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ - డబ్ల్యుటిఓ - నియమావళి అలా వర్తించాలని నిర్దేశిస్తోంది.,, మన దేశంలో కుటీర పరిశ్రమల ద్వారా తయారవుతున్న ఉత్పత్తుల ధరలకంటే, సమాన సంపన్న విదేశీయ ఉత్పత్తుల ధరలు తక్కువగా ఉన్నాయి. ఫలితంగా మన దేశపు వినియోగదారులు వేలంవెర్రిగా విదేశీయ వస్తువులను కొనేస్తున్నారు. చైనా 'ప్రపంచీకరణ' ద్వారా అత్యధిక స్థాయిలో అక్రమ ప్రయోజనాలను పొందుతోంది. ప్రజాస్వామ్య పారదర్శక వ్యవస్థ లేని చైనాలో ఎగుమతులపై ఉత్పత్తులపై 'నియమావళి'కి వ్యతిరేకంగా లభిస్తున్న రాయితీలు బయటికి పొక్కడంలేదు! ఇది మొదటి వాణిజ్య వైపరీత్యం! పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సంతులన సమన్వయ వ్యవస్థకు దోహదపడే రీతిలో వస్తువులను ఉత్పత్తి చేయడం అనాదిగా భారతీయ వికేంద్రీకృత వ్యవస్థ.. 'ప్రపంచీకరణ' ఈ వికేంద్రీకృత వ్యవస్థను భగ్నం చేసి, కాలుష్యం పెంచుతున్న 'కేంద్రీకరణ'ను వ్యవస్థీకరిస్తోంది. కాలుష్యం పెంచగల రీతిలో కంటె, స్వచ్ఛతను పంచే రీతిలో ఉత్పత్తులను చేయడం ఎక్కువ ఖర్చుతో కూడిన వ్యవహారం.. ఇది రెండవ వైపరీత్యం! ఈ రెండు కారణాలవల్ల దేశంలో తయారవుతున్న 'గాలిపటం' కంటే, ఎగురవేసే 'సూత్రం'కంటే చైనా పటం, చైనా దారం తక్కువ ధరలకు లభిస్తున్నాయి! 'స్వచ్ఛభారత్'ను ప్రచారం చేస్తున్న ప్రభుత్వం చైనావారి ప్లాస్టిక్ గాలిపటాలవల్ల, గాజు విషాల దారంవల్ల జీవజాలం ఆరోగ్య 'స్వచ్ఛత'కు జరుగుతున్న భయంకరమైన హానిని గురించి ఎందుకని ప్రచారం చేయరాదు?! స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న 'గాలిపటాలు', దారం చైనా వాటికంటే తక్కువ ధరలకు లభించే విధంగా కుటీర ఉత్పత్తికారులకు ఎందుకని భారీగా ప్రోత్సాహకాలు - ఇన్‌సెంటివ్స్ - రాయితీలు కల్పించరాదు? 'గాలిపటం' ప్రతీక మాత్రమే! శత్రుదేశమైన చైనా మన భూభాగాలను ఆక్రమించి, మనకు అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా అవతరించడమే ప్రపంచీకరణ మన నెత్తికెత్తిన వైపరీత్యం! గత ఏడాది మనం చైనా వద్ద దాదాపు రెండు లక్షల ఎనభై వేల కోట్ల రూపాయల విలువైన వస్తువులను కొన్నాము. చైనా మన దేశం నుండి ముప్ఫయి ఐదు వేల కోట్ల రూపాయల విలువైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేసింది. అంటే మనకు దాదాపు రెండున్నర లక్షల కోట్ల రూపాయల వాణిజ్యపు లోటు ఏర్పడిందన్నమాట. దాదాపు పదిహేనేళ్లుగా ఇదే దుస్థితి నెలకొని వుంది! ప్రపంచంలోని మరే దేశం కూడా శత్రు దేశానికి ఇలా ప్రత్యక్ష 'వాణిజ్య ఆయుధాన్ని' అందించడంలేదు! 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ మొదలుపెట్టిన 'పథభగ్న' - పాత్ బ్రేకింగ్- విధాన వైఫల్యానికి పరాకాష్ఠ ఇది. సరిహద్దు సమస్య మూలపడింది, అనవసరమైన హానికరమైన చైనీయ సామగ్రితో దేశం నిండిపోతోంది! ఏటా మన రక్షణ వ్యయంతో సమానమైన, జనశ్రమార్జిత ధనం 'వాణిజ్యం' వల్ల చైనాకు తరలిపోతోంది! చైనా ప్రభుత్వం దొంగ రవాణాను నిర్లజ్జగా ప్రోత్సహిస్తోంది. మన దేశం మాత్రమే కాదు అనేక దేశాలవారు చైనావారి ఈ వాణిజ్య బీభత్సానికి బలైపోతున్నారు. రక్తక్షీణతను అరికట్టడానికి చైనాలో 'ఎజియావో' అన్న సంప్రదా ఔషధం తయారవుతోంది. ఈ ఔషధంలో ఉపయోగించే ప్రధాన పదార్థం గాడిద చర్మం. గాడిద చర్మాన్ని ఉడికించడం ద్వారా ఈ మందును తయారుచేస్తున్నారట! మరణించిన గాడిదల చర్మాన్ని గ్రహించవచ్చు. కానీ ఆ చర్మం చాలదు. అందువల్ల చైనా ముఠాలు విదేశాలలో చొరబడి గాడిదలను చంపి చర్మాలను ఒలుచుకొని వెడుతున్నారు. ఆఫ్రికాలోని కెన్యాలో ఈ హత్యాకాండ తారాస్థాయికి చేరుకొనడంతో గార్ధభ పాలకులు బెంబేలెత్తిపోతున్నారు! గాడిదలపై వస్తువులను తరలించి 'అద్దె'ల ద్వారా పొట్టపోసుకునే ఒక పథ సంచారికి చెందిన ఐదు గాడిదలు ఒకే వారంలో హత్యకు గురికావడంతో ఈ చైనా దుశ్చర్య గురించి ఆఫ్రికా అంతటా చర్చ జరుగుతోందట! సంప్రదాయ ఔషధాల తయారీకోసం చైనా ముఠాలు ఏళ్ల తరబడి మన దేశంలోని పెద్ద పులులను హత్య చేస్తున్నారు. పులిగోళ్ళు పులి చర్మాలు కావాలట! 2014లో చైనా అధ్యక్షుడు ఝిజింగ్ పింగ్ టాంజానియా నుంచి స్వదేశానికి వెళ్లిన విమానంలోనే ఏనుగు దంతాలను దొంగ రవాణా చేయడం ప్రపంచాన్ని విస్మయపరచిన ఘటన.. భారతీయ ఔషధాల తయారీకి మూలికలు, ఓషధులు అవసరం.. చైనా మందుల కోసం జంతు హననం అనివార్యం.. ఇదీ అంతరం!

-హెబ్బార్ నాగేశ్వరరావు

పండగ

కళ్లు పొడుచుకునే...
కటిక చీకటికి
కుసింత కాంతిరేఖ ప్రసరిస్తే పండగ.
దణగాణ రాక్షస ధ్వనికి...
చిన్న విరామమొస్తే పండగ.
నోళ్లు వెళ్లబెట్టిన బీళ్లకి...
ఓ వర్షపు చుక్క తగిలితే పండగ.
నిండైన మబ్బు తునకకి....
వెచ్చని గాలి సోకితే పండగ.
ఆకలేసిన పసిపాప నోటికి...
పాలు అందితే పండగ.
ఎండిన మోడుకి...
చిన్న పాటి చిగురు వస్తే పండగ.
వరద వస్తే ఏటికి పండగ.
పాట వస్తే నోటికి పండగ.

తొలి సంధ్యకి....
తొలిపొద్దు పొడుపే పండగ!
మలి సంధ్యకి...
గోధూళి రేణువే పండగ!!
మనమే జనమై...
పాలితులంతా పాలకులై
అందరు ఒకరిగ కలిస్తే...
సమత మమతల నిలిస్తే అది...
అచ్చమైన, స్వచ్ఛమైన....
ప్రజాస్వామ్య పండగ!



ప్రజాస్వామ్యానికి''
అసలు సిసలు పండగ!!

-రమాప్రసాద్ ఆదిభట్ల
డైరెక్టర్, 'డిడియు కేశల్ కేంద్ర ఆఫ్ యుజిసి'
9348006669

ఆరోగ్యం



రోగనిరోధక శక్తి పెరగడానికి..

మానవ శరీరంలోకి సూక్ష్మ క్రిములు ప్రవేశించగానే వెంటనే వాటిని నిర్మూలించేందుకు రోగ నిరోధక వ్యవస్థ నిరంతరం పనిచేస్తూ ఉంటుంది. అయితే మనలో కొంతమందికి వివిధ కారణాల వల్ల ఈ వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో ఎల్లప్పుడూ అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఈ నేపథ్యంలోనే మన శరీరంలోని ఈ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆయుర్వేదం పలు పదార్థాలను ఔషధాలుగా సూచిస్తోంది. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఉసిరి: ఇందులో విటమిన్ సితోపాటు కాల్షియం, ఐరన్, పాస్ఫరస్, ఫైబర్‌లు అధికంగా ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం ఉసిరి మన శరీరంలో ఏర్పడే అనారోగ్యాలకు కారణమైన మూడు రకాల దోషాలైన వాత, పిత్త, కఫాల హెచ్చు తగ్గులను నియంత్రిస్తుంది. మన దేహంలోని రోగ నిరోధక వ్యవస్థను మరింత పటిష్టం చేసే గుణాలు ఇందులో ఉన్నాయి. దీన్ని మన దగ్గర ఎక్కువగా పచ్చళ్లలో ఉపయోగిస్తారు. అంతేకాకుండా ఎండబెట్టిన ఉసిరికాయలు, వాటి పొడి కూడా మనకు మార్కెట్‌లో లభ్యమవుతోంది. నిత్యం రెండు సార్లు దీన్ని తీసుకుంటే ఉత్తమ ఫలితాలు కలుగుతాయి. పొడిగా, కాయగా లేదా ఇతర పండ్లతో కలిపి కూడా దీన్ని తీసుకోవచ్చు.

పసుపు: మన దేశంలో పసుపును ఎక్కువగా వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. అయితే ఇందులో అనేక రకాల ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. శరీరంలో ఏర్పడే 3 రకాల దోషాలను ఇది నియంత్రిస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది. సాధారణ జలుబు, పొడి చర్మం, కీళ్ల నొప్పులు, వాపులు వంటి అనారోగ్యాలకు ఇది చక్కని ఔషధంగా పనిచేస్తుంది. నిత్యం దీన్ని 1 నుంచి గ్రాముల మోతాదులో వేడిపాలు లేదా నీటితో తీసుకోవాలి.

అల్లం: శరీరంలో ఏర్పడే వాత, కఫ దోషాలను అల్లం తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. ఆర్థరైటిస్, గౌట్, ఎడిమా, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులతో బాధ పడుతున్న వారు నిత్యం అల్లంను తీసుకుంటే మంచి ఆరోగ్యకర ఫలితాలు కలుగుతాయి.

చరిత్రలో ఈరోజు 15

1887 : ప్రముఖ హేతువాద రచయిత, సంఘసంస్కర్త త్రిపురనేని రామస్వామి జననం (మ.1943).
1915 : ప్రముఖ తెలుగు రచయిత, చాసో గా అందరికీ సుపరిచితుడు చాగంటి సోమయాజులు జననం (మ.1994).
1929 : అమెరికా కు చెందిన పాస్టర్, ఉద్యమకారుడు మార్టిన్ లూథర్ కింగ్ జననం (మ.1968).
1929 : హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మరియు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గా పనిచేసిన రాంలాల్ జననం (మ.2002).
1934 : భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాన ఎన్నికల కమీషనర్ వి. ఎస్. రమాదేవి జననం (మ.2013).
1940 : వాడుక భాష ఉద్యమ పిత గిడుగు రామమూర్తి మరణం (జ.1863).
1967 : తెలుగు సినిమా నటి భానుప్రియ జననం.
1998 : పూర్వ తాత్కాలిక ప్రధానమంత్రి గుల్జారీలాల్ నందా మరణం (జ.1898).



కవిరాజుగా ప్రసిద్ధి చెందిన త్రిపురనేని రామస్వామి (జనవరి 15, 1887 - జనవరి 16, 1943) న్యాయవాది మరియు ప్రముఖ హేతువాద రచయిత, సంఘసంస్కర్త, ప్రసిద్ధ కవి రాజుగా పిలువబడే అతను హేతువాదం మరియు మానవతా వాదం తెలుగు కవిత్వం మరియు సాహిత్యాల్లో లోకి మొదటి సారిగా ప్రవేశపెట్టిన కవిగా భావిస్తారు. త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15 న కృష్ణా జిల్లా, అంగలూరు గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించాడు. రామస్వామి అప్పటికే భారతదేశంలో ప్రచారంలో ఉన్న సామాజిక-మత సంస్కరణ ఉద్యమాలలో పాల్గొనినారు.రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, రనడే, దయానంద సరస్వతి మొదలైనవారి ఆదర్శాలను ప్రజలలోనికి తీసుకురావడానికి ఉద్యమించిన వారిలో రామస్వామి ఒకరు. రామస్వామి రైతు కుటుంబములో పుట్టినా చిన్నప్పటినుడి సాహితీ జిజ్ఞాసతో పెరిగాడు. తన 23వ యేట మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణుడైనాడు. అదే సంవత్సరము ఆయన పల్నాటి యుద్ధము ఆధారముగా కారెంపూడి కదనం, మహాభారత యుద్ధము ఆధారముగా కురుక్షేత్ర సంగ్రామము అను రెండు నాటికలు రచించాడు. 1911లో ఇంటర్మీడియట్ చదవడానికి బందరులోని నోబుల్ కాలేజీలో చేరాడు. అక్కడ ఉన్న కాలములో అవధానము చేసి తన సాహితీ నైపుణ్యమును అద్భుతమైన జ్ఞాపకశక్తిని ప్రదర్శించాడు.

దిన ఫలాలు

సోమవారం -15-1-2018

మేషం: సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. కుటుంబ విషయాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. ఎంత కష్టమైన పనైనా అవలీలగా పూర్తి చేస్తారు.

వృషభం: నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు వచ్చినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతారు. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం.

మిథునం: బంధువుల రాకపోకలు అధికమవుతాయి. రాజకీయనాయకులు సభలు, సమావేశాలు, బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: పందేలు, జూదాల వల్ల ఇరకాటంలో పడతారు. పట్టుదలతో శ్రమించిన గాని పనులు పూర్తి కావు. మీ అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది.

సింహం: మీ అభిరుచులకు తగిన విధంగా కుటుంబ సభ్యులు మసలుకుంటారు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

కన్య: ఆర్థికంగా వెనుకపడతారు. స్త్రీల ఆరోగ్యం మందగిస్తుంది. విద్యార్థులకు నూతనోత్సాహం కానవస్తుంది. మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది.

తుల: మీ శ్రీమతి సలహా పాటించటం చిన్నతనంగా భావించకండి. హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు.

వృశ్చికం: నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, పరిచయం లేని వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధనవ్యయం అవుతుంది.

ధనస్సు: దంపతుల మధ్య అభిప్రాయభేదాలు, కలహాలు తలెత్తుతాయి. కిరణా వ్యాపారులకు సామాన్యంగా ఉండ గలదు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత చాలా అవసరం.

మకరం: ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. అనవసరపు సంభాషణ వల్ల ముఖ్యులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం వుంది.

కుంభం: ప్రేమికులు అతిగా వ్యవహరించటం వల్ల చిక్కుల్లో పడే ఆస్కారం ఉంది. మిత్రులతో కలిసి ఆనందాన్ని పంచుకుంటారు. శాస్త్ర సంబంధమైన విషయాలు ఆసక్తిని చూపుతాయి.

మీనం: ఆర్థిక వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురైనా అధిక మిస్తారు. మీ సంతానం ప్రేమ వ్యవహారాల్లో పునరాలోచన అవసరం. గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలిస్తాయి.

తిరుమల చరితామృతం

భోగలాలసత్వం కొండమీద ఉండరాదు

అవి కూడా ఎన్నో ఉండేవికాదు ప్రధానమంత్రో రాష్ట్రపతో లేదా ముఖ్యమంత్రి గవర్నులు కొండుకు వస్తే, వారికి వారితో వచ్చే పరివారానికీ - ఈ అన్ని కాటేజీలు ఇచ్చేసేవారు. ఈ కాటేజీలు కట్టడానికి డబ్బు ఇచ్చిన దాతలకు చాలా ఇబ్బంది అదీకాక భద్రత, ఇతర సదుపాయాలు చేయాలంటే, ఎన్నో కాటేజీలలో చేయాలి కనుక ఇబ్బంది వి.ఐ.పిలు రాక మానరు. వారికీ వారితో వచ్చే వారికి సదుపాయాలు చేయక తప్పదు అదుకుని అన్ని సౌకర్యాలు కలిగి అందరినీ ఒకే చోట ఉంచి యాత్రికులు ఇబ్బంది లేకుండా చేయాలని పద్మావతీ అతిథిగృహం కట్టడంజరిగింది, దాని కథ అంతా విపులంగా 'నాహం కర్తా హరి:కర్తా' లో రాశారు అసెంబ్లీలో గొడవ-వి.ఐ.పి.ల కోసం దేవస్థానం డబ్బు తగలేస్తోందని, అందుకుని అది కూడా దాతలు పథకంలోకి వెళ్లింది.

ఆ అతిథిగృహం కూడా సదుపాయాలు అన్నీవున్నా, భోగాల కోసం ఏర్పాట్లు చేయలేదు పెద్దలు వచ్చినప్పుడు వారికోసం వచ్చే వారు చాలామంది ఉంటారు. అందరికీ సానుకూలంగా ఉండేటట్లు విశాలంగా ఏర్పాట్లు చేశాం కాని, వి.ఐ.పిలు రానప్పుడు ఆ అతిథిగృహంలో వుండటం ఒక స్టేటస్ సింబల్‌గా తయారయ్యింది. రాష్ట్రపతి ఉన్న గదిలో వున్నాం, ఇందిరాగాంధీ ఉన్న గదిలో ఉన్నాం. అందులో ఉంటే మనం కూడా ప్రధానమంత్రో రాష్ట్రపతో- అన్నట్లు తయారయింది. అలా మొదలయింది.. నెమ్మదిగా ధనికులు దేవస్థానాలకు విరాళాలిచ్చి వారే స్వయంగా నిర్మాణాలు చేపట్టి, అందులోని అన్ని అవసరాలు సమకూర్చే బాధ్యత కూడా వారే తీసుకొని వాటిని సక్రమంగా నిర్వహించడానికి వారి సిబ్బందినే నియమించే సంప్రదాయం మొదలైంది. రెండుమూడు లక్షల విరాళాలతో కనీస సదుపాయాలతో కట్టే అతిథిగృహాల స్థానంలో రెండు స్టార్‌ల, ఐదు స్టార్‌ల విలాసగృహాలు కట్టడం, వాటిని నిర్వహించడానికి ప్రత్యేక సిబ్బంది వారివారి కంపెనీలద్వారా ఏర్పాటు చేయడం- వారికి, వారి తరపున వచ్చే వారికి అన్ని సదుపాయాలు ఏర్పాటుకు అవకాశం.. ఒకరిని మించి ఒకరు ఇంకా బాగుండే అతిథిగృహాలు కట్టాలన్న పోటీపడి



కట్టే నిర్ణయాలు చేస్తున్నాం అలా డబ్బు ఇవ్వగల వాళ్లు చాలా మంది పలుకుబడికలవాళ్లే కదా!.. ఇంతా చేస్తే అందులో మూడోనాలుగో గదులు..మహావుంటే ఎనిమిదిమంది, ఉండవచ్చు- దేవస్థానం డబ్బు ఖర్చుపెట్టకపోయినా, విలువైన స్థలం కొండమీద కేటాయించాల్సి వస్తుంది, కష్టపడి పెంచిన చెట్లు కొట్టి ఈ కట్టడాలు కట్టాల్సివస్తుంది. వీటికి కావల్సిన రోడ్డు, నీటి విద్యుత్తు, మురుగు సౌకర్యాలను ఏర్పాటు దేవస్థానం చేయాల్సిందే కదా ఇదే స్థలం సామాన్య అవసరాల కోసం నిర్మాణం చేస్తే, వందల మందిని 40 ఏళ్ల క్రితం కొండమీద ఏసిలకు అవసరమే ఉండేదికాదు.చెట్లు కొట్టడాలు విపరీతంగా నిర్మాణాలు వచ్చాక ఏసిల అవసరం పెరిగింది. కొండమీద ఇప్పుడు ప్రతివానికీ ఏసీ రూములు కావాలి... ఇటువంటి కార్పొరేటు అతిథి గృహాలు వందల కొద్దీ కొండమీద వెలశాయినేను వెయ్యి కాళ్ల మండపం, మాస్టరుప్లాను విషయంలో ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు విషయం కూలంకషంగ చర్చించి ఇటువంటి అతిథిగృహాల నిర్మాణం ఆపివేయాలని, వీలయినంతవరకు కొండమీద కొత్తకట్టడాలు విషయంలో నిషేధం విధించి వచ్చే 20, 30 ఏళ్ల అవసరాలు దృష్ట్యా కొండమీద ఎటువంటి సదుపాయాలు చేయాలి, కొండకింద తిరుపతిలో ఎటువంటి సౌకర్యాలు చేయాలన్నది ఒక మాస్టర్ ప్లానును నిపుణులతో చర్చించి, ఆ తర్వాతే వారి సూచనలు మేరకు కట్టడాలు చేపట్టాలని సూచన చేయడం జరిగింది.

కాని ఆ సూచనలు చదివినవారు తక్కువ అచరించినవారు లేరు. నన్ను దేవస్థానానికి సలహాదారుల నియమించిన పుడు మళ్లీ సలహాలిచ్చి ఈ విషయంలో కొత్త అతిథి గృహాలు కట్టకుండా ఆంక్ష విధించాలని ఇప్పటికి కార్యనిర్వహణకు ఎ.పి.వి.ఎన్ శర్మగారికి సూచించడం జరిగింది, ఆయన విషయం అర్థం చేసుకొని పాలకమండంలో చర్చకు పెట్టినప్పుడు పాలకమండలి వ్యతిరేకత చాలా వచ్చింది. 50 లక్షలు, కోటి రూపాయలు దానంగా ఇచ్చి, వారే కట్టిస్తామన్నా మనం అనుకూలం చేయకపోతే మేము పాలక మండి సభ్యులుగా ఎందుకు, అధ్యక్షులుగా ఎందుకు? ససేమిరా కాదని, ఆయనను, ఆయనకు సలహా ఇచ్చిన నన్ను నిష్ఠురంగా విమర్శ చేసే దాకా వచ్చింది. ఇటువంటి సదుపాయాలు మంచి మంచి భక్తుల అలవాట్లను కూడా పాడుచేస్తాయి. సౌకర్యాలు ఉండాలి- అవసరం కాని భోగలాలసత్వం కొండమీద ఉండరాదు. దానికి ప్రోత్సాహం చూపరాదు. ఈ భోగాలకు అవకాశం ఉంది కనుక విలాసం కోసం కొండకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 15-1-2018

శబరిమలలో మకరజ్యోతి దర్శనం



శబరిమల: శబరిమలలో మకరజ్యోతి దర్శనమివ్వనుంది సాయంత్రం మహాదీపారాధన, తిరువాభరణాల అలంకరణ తర్వాత పొన్నంబలమేడు నుంచి సాయంత్రం 6.45 నిమిషాలకు మకరజ్యోతి దర్శనమివ్వనుంది. కాగా... మకరజ్యోతి దర్శనం కోసం సన్నిధానంలో భక్తుల రద్దీ పెరుగుతోంది, దేశంలోని ఆయా ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు ఇప్పటికే పెద్దఎత్తున శబరిమలకు చేరుకుని అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. అనంతరం సాయంత్రం జరిగే మకరజ్యోతి దర్శనం కోసం నిరీక్షిస్తున్నారు. మకరజ్యోతి దర్శనం అనంతరం భక్తులు శబరిమల నుంచి తిరుగు ప్రయాణం మొదలుపెడతారు.

భారత్‌పై అణు దాడి తప్పదు : పాక్



ఇస్లామాబాద్ : భారత ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ వ్యాఖ్యలపై దాయాది పాకిస్థాన్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. అనవసరంగా వైన ఆరోపణలు చేస్తే అణు దాడి తప్పదని పేర్కొంది. పాక్ విదేశాంగ మంత్రి ఖ్వాజా మొహమ్మద్ అసిఫ్ ఈ మేరకు తన ట్విటర్‌లో ట్వీట్ చేశారు."ఇండియన్ ఆర్మీ చీఫ్ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడారు. ఇది ముమ్మాటికీ కవ్వింపు చర్యనే. అణుక్షిపణుల దాడికి భారత్ మాకు ఆహ్వానం పంపుతున్నట్లుంది. ఒకవేళ వారు యుద్ధానికి కాలుదువ్వితే అందుకు మేం కూడా సిద్ధమే. భారత్‌పై అణుదాడి తీవ్ర స్థాయిలో చేసి తీరతాం. ఆయన(రావత్) అనుమానాలు త్వరలోనే నివృత్తి అవుతాయని భావిస్తున్నాం" అని పేర్కొన్నారు. మరోవైపు విదేశాంగ ప్రతినిధి ఫైసల్ కూడా రావత్ వ్యాఖ్యలను ఖండించారు.

ఈ వ్యాఖ్యలను తేలికగా తీసుకోబోమని ఆయన పేర్కొన్నారు. ఇక రావత్ దిగజారి మాట్లాడారని నిఘా వ్యవస్థ ఐఎస్‌పీఆర్ డైరెక్టర్ జనరల్ అసిఫ్ గఫర్ మండిపడ్డారు.శుక్రవారం ఆర్మీడే సందర్భంగా ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా పాక్ అణ్వాయుధాలను తయారు చేస్తోందని ఆరోపించారు.అణు ఒప్పందాలను పాక్ ఉల్లంఘిస్తోందని.. పరిస్థితి చేజారితే పాక్ వాటిని భారత్ పై ప్రయోగించే అవకాశం లేకపోలేదని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం గనుక అనుమతిస్తే పాకిస్థాన్‌పై అణుయుద్ధానికి సైన్యం సిద్ధంగా ఉందని రావత్ పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం: నలుగురు మృతి



నెల్లూరు: జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. టీపీ గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో తమిళనాడు రాష్ట్రంలోని వేళంగిని దేవాలయానికి వెళ్తున్నారు. అయితే... వీరు ప్రయాణిస్తున్న కారు ఎన్టీఆర్ నగర్ దగ్గర హైవేపై ఆగిఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న నలుగురు మృతిచెందారు. కాగా... సమాచారమందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకున్నారు. అలాగే కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీలను మాయం చేస్తున్న ముఠా

నిందితులందరూ 18-21 ఏళ్ల లోపువారే

ఏటీఎం కేంద్రాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా ఏసీలను మాయం చేస్తున్న ఐదుగురు యువకులను హైదరాబాద్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. కాచి గూడ రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా ఏసీల విషయం బయటపడింది.

నగరంలోని వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కేంద్రాల నుంచి 80 ఏసీలను దొంగిలించినట్లు వీరు అంగీకరించారు. పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురు నిందితుల్లో ముగ్గురు విద్యార్థులు. 23 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 41 ఏటీఎం సెంటర్ల నుంచి 80 ఏసీలను వీరు మాయం చేసినట్టు పోలీసులు తెలిపారు.అందరూ చూస్తుండగా పట్టపగలే,



ఏటీఎంలో జనాలు డబ్బులు డ్రా చేసుకుంటున్న సమయంలోనే వీరు ఏసీ దొంగతనాలకు పాల్పడుతుండడం గమనార్హం. సెక్యూరిటీ గార్డులు లేని ఏటీఎంలనే వీరు లక్ష్యంగా చేసుకుంటారని పోలీసులు పేర్కొన్నారు.

ఎవరైనా అడిగితే ఏసీ రిపేరింగ్ చేయడానికి వచ్చామని చెబుతూ బురిడీ కొట్టించేవారని పేర్కొన్నారుదొంగిలించిన ఏసీలను ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్ 'ఓఎల్ఎక్స్'లో అమ్మకానికి పెట్టగా ఫలితం లేకపోవడంతో ఫతేదర్వాజాలో ఓ ఏసీ మెకానిక్ షాపులో ఒక్కో ఏసీని రూ.4 వేలకు అమ్మకానికి పెట్టారు. కాగా, ఏసీల మాయంపై పలు బ్యాంకులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దర్యాప్తులో ఉండగానే నిందితులు పోలీసులకు చిక్కారు.

మహమ్మద్ అహ్‌సాన్ రహ్మాన్, సయ్యద్ అక్రం, మహ్మద్ ఆదిల్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ వాజీద్ ఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా 18-21 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం.కాగా, వీరిలో ముగ్గురు ఇంటర్, డిగ్రీ చదువుతున్నట్టు పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీ



విజయనగరం, న్యూస్‌లీడర్: విజయనగరం టౌన్‌లో రెండు బైకులు (డిస్కవర్, స్కూటీ) ఢీకొని ఇద్దరు తీవ్రగా యాలపాలయ్యారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలోని రింగురోడ్డు జంక్షన్ వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడిన ఇద్దరినీ స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మరో నాలుగైదు రోజుల్లో అగ్ని-5 పరీక్ష

5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం

పాక్ మొత్తం ఈ క్షిపణి పరిధిలోకి

ఆస్ట్రేలియా, ఇండోనేషియాను అప్రమత్తం చేసిన భారత్



భారత్ తన రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకుంటోంది. శత్రుదుర్భేద్యంగా మార్చుకుంటోంది. అగ్ని సిరీస్‌లో భాగంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక క్షిపణి అగ్ని-5ను పరీక్షించేందుకు రెడీ అవుతోంది. ఈనెల 18, 19 తేదీల్లో ఒక రోజున దీనిని పరీక్షించేందుకు వ్యూహాత్మక దళాల కమాండ్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు అవసరమైన అన్నింటిని దాదాపు సిద్ధం చేశారు. 17 మీటర్ల పొడవు ఉండే అగ్ని-5 క్షిపణి 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను అవలీలగా తుత్తునియలు చేయగలదు. 1.5 టన్నుల వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సామర్థ్యం ఉన్న ఇది ఏక కాలంలో పలు లక్ష్యాలపై దాడి చేయగలదు. శత్రుదేశ రాడార్లకు చిక్కకుండా పని కాని చ్చేయగలదు. అగ్ని-5కు ఐదువేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సత్తా ఉండడంతో పరీక్షల నిమిత్తం ఇండోనేషియా, ఆస్ట్రేలియాలను అప్రమత్తం చేయనున్నట్టు సమాచారం. మరోవైపు ఈ అగ్ని-5 పరీక్షతో పాక్ గుండెల్లో గుబులు పుట్టడం ఖాయమని చెబుతున్నారు. పాక్ మొత్తం ఈ క్షిపణి పరిధిలోకి వస్తుండడంతో దాని గుండెల్లో అప్పుడే గుబులు మొదలైంది.

ఓ వైపు చంద్రబాబు, మరో వైపు జగన్!



చిత్తూరు : చిత్తూరు జిల్లాలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రాష్ట్రంలోని ప్రధాన నేతలు ఇరువురూ జిల్లాలో ఉండటం, అది కూడా ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉండి భోగి సంబరాల్లో పాల్గొంటుండటంతో తెలుగు సంబరమంతా అక్కడే ఉన్నట్లుంది. ఒకవైపు నారావారి పల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హీరో బాలకృష్ణ కుటుంబీకులు సంక్రాంతి వేడుకలు జరుపుకుంటుండగా.. అక్కడికి ఓ ఐదు కిలోమీటర్ల దూరంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ తన పాదయాత్రలో భాగంగా బసచేసి వుండటం గమనార్హం. ఈ ఉదయం జగన్ కూడా భోగి వేడుకల్లో పాల్గొని తనను అభినందించేందుకు వచ్చిన అభిమానులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం విలేజ్ టూరిజానికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని, ఇటువంటి పండుగలను మరింత పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాగా, నారావారి పల్లెకు రెండు మూడు కిలోమీటర్ల దూరంలోని పుల్లయ్యగారెల్ల గ్రామంలో వైకాపా ఎమ్మెల్యే రోజా భోగి మంటలు వేసి ఆడి పాడారు. రేపు సంక్రాంతిని జరుపుకోనున్నామని, కనుమ రోజు రంగంపేట పరిసరాల్లో జల్లికట్టును వైభవంగా నిర్వహిస్తామని రోజా తెలిపారు.

62వ రోజు ప్రజాసంకల్పయాత్ర ప్రారంభం




చిత్తూరు: వైఎస్ఆర్ సీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో 62వ రోజు కొనసాగుతోంది. ఆదివారం ఉదయం చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నెన్నూరు నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభించారు.నన్నేరు, శెట్టివారిపల్లి క్రాస్, కట్టకింద వెంకటాపురం చేరుకుని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు.అనంతరం వెంకటాపురం క్రాస్, చల్లావారిపల్లి మీదుగా సొరకాయలపాలెం క్రాస్, మతురుపల్లి, పులిగుంట్ల, కమ్మలపల్లి క్రాస్‌కు చేరుకుంటారు.అక్కడి నుంచి దేసురివారి కండ్రిగ, రావిళ్లవారిపల్లి మీదుగా పరకల్వ క్రాస్ వరకు పాదయాత్ర కొనసాగుతుంది.

శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు, బాలకృష్ణ

తిరుమల: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే బాలకృష్ణ కుటుంబ సభ్యులు, నారా రోహిత్ తదితరులు ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు చంద్రబాబు, బాలకృష్ణ దంపతులు శనివారమే నారావారిపల్లెకు వెళ్లారు. అనంతరం ఆదివారం తెల్లవారుజామున జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్న అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి వెళ్లారు. కాగా... చంద్రబాబు, బాలకృష్ణ కుటుంబాలకు టీటీడీ అధికారులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు.



'పద్మావత్'పై మళ్లీ వివాదం మొదలు



వివాదాలకు కేంద్ర బిందువైన బాలీవుడ్ సినిమా 'పద్మావతి' పేరు మార్చుకుని 'పద్మావత్'గా మారి నప్పటికీ వదిలిపెట్టేది లేదని కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే హెచ్చరించారు. పేరు మార్చుకున్నంత మాత్రాన సినిమా విడుదలకు అంగీకరిస్తామనుకుంటే పొరపాటేనని, రాజ్‌పుత్‌లను కించపరిచేలా ఉన్న సీన్లను తొలగించేంత వరకు సినిమాను విడుదల కానివ్వబోమని హెచ్చరించారు. ఈ విషయమై త్వరలోనే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) చీఫ్ ప్రసూన్ జోషీని కలుస్తానని అన్నారు.రి"సినిమా పేరు మారిస్తే సరిపోదు, రాజ్‌పుత్ సామాజిక వర్గం నుంచి ఇంకా ఆ సినిమాపై అభ్యంతరాలున్నాయి. వారు సూచించిన సీన్లను తొలగించే వరకు సినిమాను విడుదల కానివ్వం" అని అథవాలే స్పష్టం చేశారు. సినిమా పేరును మాత్రమే మార్చారని, అయితే ఇప్పటికీ అవే సీన్లు, అదే సినిమా అని మంత్రి పేర్కొన్నారు. సినిమా విడుదలకు ముందే వివాదాస్పద సన్నివేశాలను తొలగించాలని డిమాండ్ చేశారు.సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'పద్మావత్'కు సెన్సార్ బోర్డు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ కర్ణిసేన శుక్రవారం సీబీఎఫ్‌సీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించింది.

రాహుల్ కర్ణాటక పర్యటన తేదీ ఖరారు

బెంగళూరు : కర్ణాటకలో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఫిబ్రవరి 10 నుంచి మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. 225 సభ్యులు గల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు మార్చి ఏప్రిల్‌లో జరగవచ్చునని భావిస్తున్నారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీతో జరిగిన సమావేశం అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ... మానిఫెస్టోలో తన ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలపై ప్రజల్లో ఏ విధమైన వ్యతిరేకత లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేశ్వర, మాజీ ముఖ్యమంత్రి వీరప్పమొయిలీ ఉన్నారు.

టోల్‌ప్లాజాల దగ్గర బారులు తీరిన వాహనాలు



అమరావతి: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపైగల టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. హైదరాబాద్‌లో ఉంటోన్న ఆంధ్రా ప్రాంతం వాసులు పెద్దఎత్తున తమ సొంతూళ్ళకు వెళ్తుండడంతో హైవే రహదారిపై రద్దీ నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్‌ప్లాజాల దగ్గర కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అలాగే కృష్ణా జిల్లా కీసర దగ్గర నిన్న ఒక్క రోజే 20 వేలకు పైగా వాహనాలు వెళ్లినట్లు టోల్ ప్లాజాలో నమోదైంది. ఇప్పటికే లక్షల్లో వెళ్లినప్పటికీ ఇంకా మిగిలిన వారు ఆదివారం ఉదయం నుంచి వెళుతుండడంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి.

2018లో తొలిసారి భూమికి ఏలియన్స్



ఏలియన్స్ మరోసారి భూమ్మీదకు వచ్చాయా? ఎక్కడో గ్రహాంతరాళం నుంచి భూమిపైకి వచ్చి వెళ్లాయా? మెక్సికో వాసులు మాత్రం అవుననే అంటున్నారు. ఈ సంవత్సరంలో తొలిసారిగా ఏలియన్స్ వచ్చి వెళ్లాయని చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది.

ఇప్పటివరకూ ఎగిరే పళ్లెం మాదిరిగా కనిపించే నౌకల్లోనే ఏలియన్స్ ప్రయాణాలు సాగిస్తుంటాయని భావిస్తుండగా, తొలిసారిగా హ్యూమనాయిడ్ రూపంలో ఉన్న గుర్తు తెలియని వస్తువు మెక్సికోలోని బాజా రాష్ట్రంలో కనిపించింది. దీన్ని చాలా మంది వీడియో తీశారు. ఇక దీనిపై కాన్ స్పిరసీ థియరిస్టు రమీరెజ్ మాట్లాడుతూ, గ్రహాంతరవాసులు మన చర్యలను నిత్యమూ పరిశీలిస్తుంటారని, మనం చేస్తున్న ఉపగ్రహ ప్రయోగాలను వారు యుద్ధ సన్నాహకాలుగా భావిస్తుంటాయని తెలపడం గమనార్హం. ఓ సన్నని గొట్టం మాదిరి ఆకారం గాల్లో వెళుతుంటే తీసిన ఓ వీడియోను మీరూ చూడవచ్చు.

సీఎం నితీశ్‌పై ఇటుకలు, రాళ్లతో దాడి



పట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు కొందరు గ్రామస్తులు చుక్కలు చూపించారు. అది కూడా అడ్డుకోవడంతోనో.. ఆందోళనతోనో కాదు.. ఏకంగా పెద్ద పెద్ద ఇటుకపెడ్డలు, రాళ్లు, కర్రలతో. సెక్యూరిటీ సిబ్బందితోపాటు ప్రత్యేక భద్రతా దళం కూడా ఈ దాడిలో గాయపడింది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఇటీవల నందన్ అనే గ్రామం మీదుగా పర్యటనకు వెళుతుండగా అనూహ్యంగా అప్పటి వరకు శాంతియుతంగా కనిపించిన గ్రామస్తులు రాళ్ల వర్షం కురిపించారు. అతి సమీపం నుంచి ఇటుకపెడ్డలు, రాళ్లు విసిరికొట్టారు. సెక్యూరిటీ వారిని అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు తీవ్రంగా గాయపడుతూనే ముఖ్యమంత్రిని ఆ ప్రాంతం నుంచి సురక్షితంగా తరలించాల్సి వచ్చింది.

ఆ వీడియోలో కనిపిస్తున్న దృశ్యాల ప్రకారం నిజానికి ఆ దాడి భయానకంగానే జరిగిందని చెప్పాలి. భద్రతా లోపం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. కాగా, దీనిపై ముఖ్యమంత్రి నితీశ్ స్పందిస్తూ సామాజిక వ్యతిరేక శక్తులు చేసిన చర్య అని అన్నారు. ఇటీవల ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లినప్పటి నుంచి ఆయన మద్దతుదారులు నితీశ్‌పై గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే.

పరువు తీసుకున్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే



లక్నో : సాయం చేసేందుకు వెళ్లి వేరే విషయంపై ఫోకస్ చేసి ఇద్దరు బీజేపీ నేతలు పరువు తీసుకున్నారు. అది కూడా వారు చిన్నాచితక చోటామోటా నేతలు కాదు.. ఒకరు ఎంపీ కాగా మరొకరు ఎమ్మెల్యే. ప్రజాప్రతినిధులు ఇలాగేనా వ్యవహరించేదని, పైగా ఒక పార్టీ వారికి చెందిన వారే ఇలా చేస్తే మిగితా పార్టీల వారు ఏమనుకుంటారో తెలియదా అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంతకీ ఏం జరిగిందో తెలుసా.. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ఎంపీ రేఖావర్మ, మరో మహిళా ఎమ్మెల్యే తమ మద్దతుదారులతో కలిసి దుప్పట్లు పంపిణీ చేసేందుకు సీతాపూర్ జిల్లాకు వెళ్లారు. పెద్దపెద్ద అధికార ప్రతినిధులు హాజరవడంతోపాటు వారి మద్దతుదారులు కూడా ఆ కార్యక్రమానికి వచ్చారు.

గత కొద్ది రోజులుగా విపరీతమైన చలికారణంగా పలువురు రోడ్డుపక్కన ఉండేవారు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో వారికి దుప్పట్ల సాయం చేసేందుకు వెళ్లారు. అయితే, అక్కడికి వెళ్లిన వారు దుప్పట్లు పంచే క్రమంలో ఫొటో విషయంలో పంచాయితీ పెట్టున్నారు. తానంటే తాను ముందు ఫొటో దిగాలంటూ గొడవకు దిగారు. అందరూ చూస్తున్నారనే సోయి మరిచిపోయి ఆగ్రహంతో ఊగిపోతూ ఒకరినొకరు తోసుకున్నారు. ఎంపీ రేఖా వర్మ ఓ వ్యక్తిపై చేయి చేసుకోగా మరో మహిళా ఎమ్మెల్యే తన చెప్పు తీసుకొని ఎంపీ మద్దతుదారుపై దాడి చేసింది. ఇలా ఆ కార్యక్రమం రచ్చరచ్చయింది. చివరకు అక్కడికి జిల్లా మేజిస్ట్రేట్, పోలీసు బాసు చేరుకొని గొడవ సద్దుమణిగేలా చేశారు. అయితే, ఈ వీడియో మాత్రం బాగా హల్‌చల్ చేస్తోంది.

విండ్‌బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసీ 48వ వార్డు మల్కాపురం జీవీఎంసీ హై స్కూల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా విండ్ బాల్ క్రికెట్ పోటీలు మ ల్కాపురం పోలీస్ స్టేషన్ సీఐ . కేశవరావు ప్రారంభిం చారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో నూ పాల్గొ ని సత్తా చాటలని అని అన్నారు . ఈ కార్యక్రమంలో 49వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి సోమేశ్, క్రికెట్ నిర్వాహకులు పాల్గొన్నారు

విమానాశ్రయంలో సంక్రాంతి సంబరాలు



ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల దృశ్యం

ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ : తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను చాటిచెప్పే సంక్రాంతి పండుగ మహెూన్నతమైందని విశాఖ విమానాశ్రయ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం విమానాశ్రయం ఆవరణలో సాంప్రదాయ బద్ధముగా రంగోళి, నిర్వహించారు. ప్రాంగణంలో మండపం అందరిని ఆకర్షించింది . ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ నెల రోజులూ తెలుగు పల్లె సీమల్లో సందడే సందడి. ధనుర్మాసం ప్రవేశించగానే సంక్రాంతి కోలాహలం మొదలవుతుంది. ముగ్గులు, గొబ్బెమ్మలు, పూల అలంకరణలతో పల్లెల్లో ప్రక ృతికి నిత్యారాధన చేస్తారు. మకర సంక్రమణం సమయంలో రథం ముగ్గులతో తీర్చిదిద్దడం పెద్దలకు పుణ్యలోకాల మార్గాలను సుగమం చేయడమేనని అంటారు. మన పండగల్లో ఎప్పుడూ ఒక పరమార్థం ఉంటుంది. దేవీదేవతలను ఆరాధించి క ృతజ్ఞతలు చెప్పుకోవడం, పిత ృదేవతలను స్మరించుకోవడం అటు భౌతికంగా, ఇటు ఆధ్యాత్మికంగా ఉన్నత భావాలకు నిదర్శనాలు. సంక్రాంతినాటికి అన్ని రకాల పంటలు పొలాల నుంచి ఇంటికి చేరతాయి. ఆ సమయంలో దానధర్మాలకు వెసులుబాటు ఉంటుంది. ఆ సమయంలో హరిదాసులు, గంగిరెద్దుల వారు, జంగమ దేవరలు... ఇలా ఎందరో జానపద కళాకారులు ఇంటి ముందుకే వస్తారు. మనమిచ్చే కానుకలు అందుకుంటారు. ఒకప్పుడు వస్తుమార్పిడికి సంక్రాంతి సమయం ఆలవాలంగా ఉండేది. కొత్త అల్లుళ్లు, బంధువుల రాక, పిండి వంటల తయారీ, పిల్లలకు భోగిపళ్ల అభిషేకాలు, పిడకలు దండకట్టడాలతో ప్రతి ఇంటా ఎంతో సందడి. నిజంగా ప్రతి గ్రామం ఈ పండగ రోజుల్లో ఓ సౌభాగ్య సీమగా మారుతుందనడంలో సందేహం లేదు. సూర్యుడు సకల దేవతల తేజస్సును, ఓజస్సును, శక్తిని, సామర్థ్యాన్ని, అంశను, అనుగ్రహాన్ని తనలో నిక్షిప్తం చేసుకున్నాడు. సర్వజీవులనూ అనుగ్రహించే ఆ దివ్యమూర్తి ఆరాధన అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందుకే సంక్రాంతి ఓ పండగ కాదు, అదో సదాచారం. ప్రత్యక్ష నారాయణుడికి జోతలర్పించడం తెలుగువారి సంస్క ృతికి నిలువుటద్దం అని పేర్కొన్నారు .ఈ కార్యక్రములో విమానాశ్రయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆరోపణలు అవాస్తవం

- జాన్‌వెస్లీ మాటలు నమ్మిమోసపోవద్దు
- అధ్యక్షుడు పుచ్చావిజయ్‌కుమార్



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: గాజువాక యునైటెడ్ బాపిస్టు చర్చ్‌లో సంఘం అధ్యక్షుడుగా వున్న తనపై ఫ్లోరనైన, శీలం జాన్‌వెస్లీ అనే వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవమని పుచ్చావిజయ్‌కుమార్ ఖండించారు. రామ్‌నగర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లీగల్‌గా వున్న తనని తప్పుకునేలా చేసి అధికారంలో వారు చలామణి అయ్యేందుకు మీడియాను, అధికారాలును తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తన ఎదుగుదల చూడలేని ప్రతిపక్షనేతలతో జాన్‌వెస్లీ చేతులుకలిపి మహిళలకు డబ్బులు ఎరవేసి చర్చ్‌ను ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. వీళ్ళు కేవలం డబ్బులు దండుకునేందుకు, చర్చిలో మరో పార్థన మందిరం ఏర్పాటు చేయాలని గొడవలు చేస్తున్నారన్నారు. అలాగే గతంలో జాన్‌వెస్లీ అనేక దుశ్చర్యలకు పాల్పడేవాడని, నగరంలో చర్చిల్లో రెండు వర్గాలపై గొడవలు పెట్టేవాడడిగా ఆయనను ఏ చర్చిలో కూడా స్థానం కల్పించలేదన్నారు. ఆయన తన కూతురు మెడికల్ షీట్ కోసం తానే అధ్యక్షుడని తప్పుడు పత్రాలు సృష్టించి 40 లక్షలు విలువగల సీట్‌ను సంపాదించాడన్నారు. ఆయన ఇన్‌కమ్‌టాక్స్‌లో కూడా లోసగుల్లో దొరికిపోయిన వ్యక్తి చర్చి అభివృద్ధి చేయాలని వచ్చిన తనపై అన్యాయంగా మహిళలను డబ్బుకు ఎరవేసి లేనిపోని ఆరోపణలు చేస్తే సహించనని అన్నారు. హైకోర్టు నుండి రెండు స్టేలు వుందని వారు చెప్పింది నిజమేనన్నారు. అయితే ఒకటి ల్యాండ్ గ్రాబింగ్, చర్చిసీజు చేశారు. వీటిలో పోరాడి హైకోర్టు నుండి స్టే తెచ్చానని, అప్పుడు మీరు ఏమయ్యారని ప్రశ్నించారు. తాను అధ్యక్షుడిగానే స్టేలు తేవడం జరిగిందని, ఫిబ్రవరి 26 వ తేదిన 2017న సభ్యులందరూ ఎన్నుకోవడం జరిగిందని, అన్ని ప్రభుత్వం దారా సంఘం రిజిస్ట్రేషన్ అయిన పత్రంలో కూడా సంఘంలో ఎన్నికయైన వివరాలు వున్నాయన్నారు, అలాగే సభ్యులు ఎన్నుకొన్న సంతకాలు, సంఘం ఎన్నోకొబడిన వివరాలు అధ్యక్షుడిగా వున్నట్లు బుజువుచేస్తున్నాయని అన్నారు. నిరాధరమైన ఆరోపణలు చేస్తూ ఎలగైన చర్చిను ఆక్రమించుకోవాలని ఆడవాళ్ళు అమాయకులను చేసి జాన్‌వెస్లీ నిందలు వేస్తూ అల్లర్లు సృష్టిస్తున్నాడని వెల్లడించారు. తాను పార్థనలు చేసుకోవడంలేదని తప్పుగా ప్రచారం చేయడం భాదకరం, పార్థనలు చేసకొంది కాని డబ్బులు దండటం, వెరొక పార్థన మందిరం కావలంటే అది సరికాదన్నారు. నిజంగా సేవచేయాలని వుంటే రెండు సంవత్సరాలు కాలపరిమితి తర్వాత మళ్ళీ ఎన్నికల్లో పోటి చేసి పదవిలో వచ్చి చేయాలన్నారు. జాన్‌వెస్లీ మాటాలు నమ్మిమోసపోవద్దు అన్నారు. అసలు ఏ పవిత్రమైన పీఠంలో ఆడవాళ్ళు అధ్యక్షులుగా వుండాలని ఎక్కడ లేదు, అలాగే ఏ బైబిల్‌కూడా లేదని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసులు పెడతానని హెచ్చరించారు.

అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్‌ను నియమించండి

కేంద్ర మంత్రికి ఎంపీ హరిబాబు లేఖ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖలో ఫార్మా కంపెనీలు వందల సంఖ్యలో ఉన్నాయని, ఇక్కడ తయారయ్యే మందులు అనేక దేశాలకు విశాఖపట్నం పోర్టు, అంతర్జాతీయ విమానాల ద్వారా వెళుతున్నాయని ఎంపి కంభంపాటి హరబాబు పేర్కొన్నారు. వాటిని తనిఖీ చేసి, నిబంధనల మేరకు తయారు చేశారని సర్టిఫికేషన్ చేయడానికి విశాఖలో ఒక అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్‌ను నియమించాల్సి ఉందన్నారు. ఆ అధికారి ఇక్కడ లేకపోవడం వల్ల ఎగుమతులు సాధ్యం కావడం లేదని, ఇతర ప్రాంతాలకు సరుకులను పంపాల్సి వస్తోందన్నారు. తక్షణమే ఆ పోస్టును కేటాయించి, సమర్థత కిగిన అధికారిని నియమించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ రాశారు.

46వ వార్డులో వైఎస్ఆర్ సీపీ సంక్రాంతి సంబరాలు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసీ 46వ వార్డు రెండు గుళ్ళు వద్ద వైఎస్ఆర్ సీపీ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను వైస్సార్ సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మళ్ల ధనలత ప్రారంభించారు ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వంహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే , నగర వైస్సార్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ పాల్గొన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి అనంతరం పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో 46వ వార్డు వైస్సార్ సీపీ అధ్యక్షుడు గుండ్రాపు. నాగేశ్వర రావు , హనుమంతరావు , వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు

67వ వార్డులో సంక్రాంతి సంబరాలు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్ ఇంటి నిండా బంధువులూ ఊరి నిండా స్నేహితులూ... మూడు రోజులూ మూడు క్షణాల్లా గడిచి పోతాయని టీడీపీ నగర కార్యదర్శి బొమ్మిడి రమణ అన్నారు . ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 67వ వార్డు బుచ్చిరాజుపాలెం ఏపీఎస్ ఈబీ కాలనీ లో స్థానికులతో కలసి బోగి పండుగ ఘనముగా నిర్వహించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భోగినాడు పొద్దున్నే భోగి మంటలు వేసి చిన్న పిల్లలందరినీ కూర్చోబెట్టి భోగిపళ్లు వేయడం . ఇంట్లో ఉన్న బొమ్మలన్నీ ఒక్కచోట చేర్చి బొమ్మల కొలువు తీర్చాడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు .ఆధునికయుగంలో పండుగ శోభ కనుమరుగవుతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. వార్డులో సంక్రాంతి సంబరాలు గొప్పగా నిర్వహించారని కితాబిచ్చారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ పాటుప దాలని కోరారు.సంక్రాంతి పండగ నెల రోజులూ తెలుగు పల్లె సీమల్లో సందడే సందడి. ధనుర్మాసం ప్రవేశించగానే సంక్రాంతి కోలాహలం మొదలవుతుంది. ముగ్గులు, గొబ్బె మ్మలు, పూల అలంకరణలతో పల్లెల్లో ప్రకృతికి నిత్యారాధన చేస్తారు. మకర సంక్రమణం సమయంలో రథం ముగ్గులతో తీర్చిదిద్దడం పెద్దలకు పుణ్యలోకాల మార్గాలను సుగమం చేయడమేనని అంటారు. మన పండగల్లో ఎప్పుడూ ఒక పరమార్థం ఉంటుంది. దేవీదేవతలను ఆరాధించి కృతజ్ఞతలు చెప్పుకోవడం, పితృ దేవతలను స్మరించుకోవడం అటు భౌతికంగా, ఇటు ఆధ్యా త్మికంగా ఉన్నత భావాలకు నిదర్శనాలు. సంక్రాంతినాటికి అన్ని రకాల పంటలు పొలాల నుంచి ఇంటికి చేరతాయి. ఆ సమయంలో దానధర్మాలకు వెసులుబాటు ఉంటుంది. ఆ సమయంలో హరిదాసులు, గంగిరెద్దుల వారు, జంగమ దేవరలు... ఇలా ఎందరో జానపద కళాకారులు ఇంటి ముందుకే వస్తారు. మనమిచ్చే కానుకలు అందుకుంటారు. ఒకప్పుడు వస్తుమార్పిడికి సంక్రాంతి సమయం ఆలవాలంగా ఉండేది అని అన్నారు .కార్యక్రములో స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గున్నారు

భక్తులతో పోటెత్తిన భీమిలి నర్సింహస్వామి కొండ



భీమిలి, న్యూస్‌లీడర్ : భీమిలి నర్సింహస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భోగి పండుగ సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు విచ్చేశారు. ఆలయ ప్రదానార్చకుల సమక్షంలో భక్తులకు ఉచిత దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులకు వాటర్ ప్యాకెట్లు, పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేశారు.





స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలి : యూటీఎఫ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక సమస్యలపై పోరాటా నికి సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వర్గం పిలుపునిచ్చింది. ఎన్ఏడీ జంక్షన్ జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాము మాట్లాడుతు పీ ఎఫ్, ఏపీజీఎల్ఐ, బయోమెట్రిక్ సమస్యలు, మెడికల్ రియంబర్స్‌మెంట్, సర్వీస్ రెగ్యులరైజేషన్ సమస్యలు పేరుకుపోయి ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచే స్తున్నాయన్నారు. వీటి పరిష్కారం కోసం యూటీఎఫ్ కార్యకర్తలు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.కె. జాజులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైఏఆర్‌కే ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల్లో మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వేదింపులు, ఇతర సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అనంతరం వివిధ కమిటీల జిల్లా కన్వీనర్లను యూటీఎఫ్ కార్యదర్శి వర్గం నియమించింది.

ఆకట్టుకున్న అన్నమాచార్య సంకీర్తనలు



అన్నమాచార్య కీర్తలు ఆలపిస్తున్న పరిమళ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీ విష్ణుమూర్తికి ప్రీతికరమైన ధను ర్మాసం సందర్భంగా అన్నమాచార్య భావన వాహిని, సాంస్కృతిక సంగీత సేవా సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి అధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి. సత్యనారాయణ, కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్, కన్వీనర్ కె.వీరాస్వామిల సారథ్యంలో రామ్‌నగర్ మెయిన్ రోడ్డు దరి శ్రీ రాఘవేంద్ర స్వామిమఠంలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తనా గానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. నగరానికి చెందిన ప్రముఖ గాయని జి.పరిమళ అన్నమాచార్య సంకీర్తనలను గానం చేసి సభికుల మన్ననలు పొందారు. ఈ సంకీర్తన కార్యక్రమానికి ఆర్గాన్‌పై టి.వాసు, మృదంగంపై పి.బాలాజీ యువరాజ్, ప్యాడ్స్‌పై సిహెచ్.వి. సత్యనారాయణ, తాళంపై ఎం.వెంకటరాజశేఖర్ గార్లు సహకరించారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య భావన వాహిని కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, మెలోడి క్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్. వి.సత్యనారాయణ, ప్రోగ్రామ్ కో- కన్వీనర్లు అచార్య కె.మురళీ కృష్ణ, జె.సోమయాజులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహా అన్నాదానం



అన్నదానం చేస్తున్న సుగుణారాణి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల సుగుణారాణి అధ్వర్యంలో ఆ సంస్థ మహాఅన్నదాన, పేదలు, వికలాంగులు, అంధులకు దుప్పట్లు, పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కంచర్ల రాంప్రసాద్, కంచర్ల అన్నాపూర్ణ, కంచర్ల రాంగోపాల్, ప్రియంకతో పాటు స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు సాయం



విజయనగరం, న్యూస్‌లీడర్ : విజయనగరం జిల్లా మెంటాడ మండలం కునేరు పంచాయతీ పరిధిలో గల రేగుల పాడు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో 12ఇళ్లు కాలి బూడి దయ్యాయి.. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధి తులకు జడ్పీచైర్ పర్సన్ స్వాతిరాణి గహోపకార వస్తువులను అందజేసారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటలకు పొగ మంచు దెబ్బ



మంచు కప్పేసిన పంటపొలాలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న పొగమంచు వల్ల వాణిజ్య పంటలైన ఉల్లి, పెసర, మినుగు, చోడి, చిక్కుడు, అక్కడక్కడ పూచిన మామిడి, జీడి పంటలకు విపరీ తంగా నష్టపోతున్నారు. రాత్రంతా కురుస్తున్న పొగ మంచు వల్ల ఈ పంటలు పాడవ్వటంతో రైతాంగం అం దోళన చెందుతున్నారు.మండలంలో దంత, జర్జంగి, శ్రీజగన్నాథపు రం, చీపుర్ల పాడు, నారాయణ వలస, సోదాం, రేగులపాడు, యంలమంచిలి, చిన్న సాన, కన్నేవలస, పెద్దబమ్మిడి, హరిశ్చంద్రపురం, దుప్పి లపాడు, నీలంపేట, కొత్తపల్లి జియ్యన్నపేట , తర్లిపేట తదితర పంచాయ తీల్లో ఉల్లి, మిరప తదితర పంటలు విస్తరం గా వేశారు. ఈ పొగమంచుకి పేను వ్యాది వ్యాప్తి చెంద డంతో ముడత తెగుళ్ళు వచ్చి సమూలంగా నాశన మవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిల్లో ఉద్యానవన శాఖాధికారులు అందు బాటులో ఉండి రైతులకు సూచనలు, సలహోలు ఇవ్వా లని కోరుతున్నారు.

సంక్రాంతి పండగకు డబ్బుల్లేవు



కోటబొమ్మాళి మూసి వేసిన ఎస్‌బిఐ వద్ద ఉన్న ఏటీఎం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : కోటబొమ్మాళి మండల కేంద్రంలో ఉన్న స్టేట్‌బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఆంధ్రబ్యాంకు, ఇండియాన్ -1 ఏటీఎంలు కోటబొమ్మాళి గ్రామంలో ఆరు చోట్ల ఉన్నప్పటికీ ఒక్క ఏటీఎంలో కూడా ప్రజలకు అవసరమయ్యే సొమ్ము లభించడం లేదు. ముఖ్యంగా ఎస్‌బిఐ బ్రాంచ్ అవరణలో ఉన్న ఏటీఎం తప్ప మిగలిన ఏటీఎంలో గడిచిన 10 రోజులు నుంచి మూతపడి ఉన్నాయి. ఇండి యన్, ఆంధ్ర బ్యాం కుల్లో ప్రజలు బారులతీరి నగదు లావదేవీలు నిర్వహి స్తున్నప్పటికీ ఏటీఎంల్లో కనీసం డబ్బులు పెట్టకపో వడంపై నిరసన వ్యక్తమవుతుంది. అసలే సం క్రాంతి పండగ కాబట్టి అల్లులు, కూతుర్లు, మనవులు ఇంటికి వస్తారు. వీరిక కట్నకానుకలు, ఇంటికి పండగ సరుకులు తదితం అవసరాలు కోసం అవసరమయ్యే డబ్బు కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నప్పటికీ బ్యాంకుల్లో డబ్బులు నిండుకోవటం వల్ల నిరాశతో వెనుతిరుగుతున్నారు. బియ్యం ఇచ్చి గంజి అడుగుకొనే పరిస్థితి దాపురించిందని పలువురు వాపోతున్నారు. పండగకు పస్తులు తప్పేటట్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐటీడీఏలో ముగ్గులు పోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న పీఓ శివశంకర్

సీతంపేట, న్యూస్‌లీడర్ సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సాంబరాల్లో భాగంగా స్థానిక ఎండీవో కార్యాలయం అవరణలో ముగ్గులు పోటీలు నిర్వహించారు.సీతంపేటకు చెందిన మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.గడిగుడ్డికి చెందిన ప్రథమ విజేతగా సుధారాణి, ద్వితీయ విజేతగా బి.మాలతీ, తృతీయ విజేతగా వసంత కుమారి నిలిచారు. వీరికి బహుమతులు16న ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పిఓ ఎల్.శివ శంకర్ తెలిపారు. పోటీలో పాల్గొన్న వారి అందరికి బహుమతులు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రంలో ఎంపీడీఓ, ఎంపీటీసీలు, ఏపీడీ లక్ష్మి,పలువురు పాల్గొన్నారు.


షూటింగ్ జోన్ ప్రారంభం



సీతంపేట, న్యూస్‌లీడర్ సీతంపేటలోని ఎన్టీఆర్ అడ్వెంచార్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన షూటింగ్ జోన్‌ఐటిడిఏ పిఓయల్.శి వశంకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడు తూ పర్యాటకులు ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. విలువిద్య, షూటింగ్ జో న్ ఏర్పాటు చేశామని తెలిపారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
సాహిత్యం

బాధపడటం మినహా మానవ దేహాన్ని సర్వనాశనం చేసే అంశం మరొకటి లేదు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా నిజంగా భగవంతుడి పై నమ్మకం ఉంచితే బాధపడుతున్నందుకు సిగ్గుపడాలి
-మహాత్మా గాంధీ



విశాఖపట్నం | సోమవారం 15-1-2018

పాఠకులకులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు

"తెనుగు లెంక" తుమ్మల కలం నుంచి
రైతు సంక్రాంతి



ఏ డాది అంతా పల్లెలను, పల్లె ఉత్పత్తులను, పదహారు చేతి వృత్తులను, రైతు పనులు కేంద్రంగా సాగే వ్యవసాయాన్ని ఎంత నీరసపరచాలో అంతా చేసి, పండగకు మాత్రం "పట్నపోళ్లు" పల్లెలకు హాలీడేస్ ఎంజాయ్మెంట్ కు వెళ్తారు. ఇలా తయారు అయిన ప్రస్తుత కాలంలో, మనకు పంటలకు సంబంధించిన పరిభాషిక పద కోశం అంతా వెనుక బడుతున్నది. ఆ వృత్తులకే విలువ, మద్దతు లేనప్పుడు, నెమ్మది నెమ్మదిగా ఆ మాటలు, ఆ మనుషులు, మన పట్నాల హంగు, మాయ ప్రభావంలో పడిపోతారు.

వేట జీవన అధారం అయిన దశ నుంచి, మానవులు వేసిన తొలి నాగరికమైన అడుగు భూమి సాగు. భూమి ఇచ్చే పంటలను అర్థం చేసుకుని వాటిలో తినదగ్గవేవీ, కానివేవీ గ్రహించి, విత్తు, మొక్క పువ్వు, పిందె , కంకి, కాయ, గింజ, పండు ఇలా ఈ సహజ విజ్ఞాన శాస్త్రమే, ప్రపంచం అంతటా మనిషికి వేల ఏళ్ళుగా ఆహారం అంద చేస్తున్నది. దీనికి సహ వనరులుగా, భూ అధారిత జీవుల మాంసం, అలాగే, నీరు అధారిత జీవుల మాంసం కూడా మనం ఆహారంగా స్వీకరిస్తాము. నిజానికి మాంసం తినేటప్పుడు వేట లక్షణాలు, కాయ గూరలు తినేటప్పుడు శాకాహార పద్ధతులు, ఇవి రెండూ ఇప్పుడు కలిసే, మానవులకు అందుబాటులో ఉన్నాయి. వేట విషయంలో మనిషి సంరక్షించవలసింది ఏమీ చాలా కాలం వరకూ లేదు. మేకల పెంపకం, ప్రాచీనం అతిథే, ఇంటి వద్ద పెంచే కోళ్ళు. కోళ్ళ ఫరాల దాకా రావడం ఒక ఇటీవలి పరిణామం. వ్యవసాయం అంటే సంరక్షణ, సమష్టి శ్రమ, ఎల్ల ప్రజల కోసం తాము కష్టించి పంటలో



పండించి అందించడం ఎన్ని సాఫ్ట్ వేర్లు వచ్చినా, కంప్యూటర్ లోనో, అంతరిక్షంలోని , మట్టి లేకుండా, మొక్క నిలవదు. వెళ్ళు గట్టి పడి, ఫలసాయం అందవేయదు. వ్యవసాయమే మానవుడి తొలి విశ్వ విద్యాలయం. ప్రకృతి పరిరక్షణ అందులో ఒక ముఖ్య అధ్యాయం.

ఊళ్లన్నీ పల్లెలకి వెళ్తున్నా పండుగ తరుణంలో, పైర పంట పేరిట సంక్రాంతి ముచ్చట్ల కోసం ఇద్దరు రైతన్నలు ఏం మాట్లాడుకుంటున్నారో విందామా ఈ రచనా చేసిన వారు తెనుగు లెంక (అంటే తెలుకు సేవకుడు అని అర్థం) అభినవ తిక్కన వలె ఎన్నో తెలుగు మాటలను బ్రతికించిన తుమ్మల సీతారామమూర్తి గారు. వారి ఈ రచనా, మనకు పల్లెల్లో సంక్రాంతి ఎంత నిండుగా ఉంటుందో చెప్తుంది. ఇది ప్రధానంగా పంటల పండుగ. ఇది అరుగాలం శ్రమించిన కర్షకుల కష్టం ఫలించి వారి లోగిళ్ళ సంతోషంతో ఉండే రోజు. అయినా ముందు జీవితం పై ఆశ, సక్రమ జీవనం కోసం ఒక ప్రణాళిక వేసుకునే ఈ రైతన్నలు, ఎందుకు లోకానికి అన్నదాతలో , కవిగారు చెప్తే వింటే, మనకు, కనుమరుగు అవుతున్న పల్లె సంస్కృతి, ఎందుకు మనం నిలబెట్టుకోవలసిందో, ఈ సరళమైన రచన చెప్తుంది, ఇది తేట మాటల్లో రాసిన గీత మాలిక. అంటే మనకు అర్థమయ్యే, మనం రాయగలిగే ఛందస్సు కూడా పాటించి తుమ్మల ఈ రచన చేశారు అదీ విశేషం. ఇది ఈ సంక్రాంతి సందర్భంగా రైటర్స్ అకాడెమీ పాఠకులకు ప్రత్యేక అభినందన పూర్వక సమర్పణ.



నూర్ బాగ్

అ తను తన వేపు ఈల వేస్తూ కూని రాగం తీస్తూ రావడం ఆమె చూసింది. ఆమె ఎదురుగా అగి తను 'నూర్ బాగ్ కు దారేటు' అని అడిగాడు. ఆమె జవాబు చెప్పబోయేలోపే , ఆ క్షణ కాలాన్నే అతను, తన మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కుని పరిగెట్టడానికి ఉపయోగిస్తాడని ఆమె అసలు ఊహించలేదు

ఏదో ఆలోచించుకుంటూ ఆమె నడిచి వచ్చిన వీధి లొంచే, వచ్చాడతను. అతని రూపు రేఖలు చూస్తే, జాగ్రత్త పడవలసిందేమీ కనిపించలేదు. నడిచి వచ్చే పొందిక, నెమ్మదిగా దారి అడిగే తీరు , నడవడిక చూస్తుంటే, కాస్త ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వాడిలానే ఉన్నాడు. అతను కొట్టిన దెబ్బకు ఆమెకు ఛాతీ ఎముక విరిగిపోయిందా అనిపించింది. ఒక క్షణం ఆమె మొద్దు బారి పోయింది. మరు క్షణంలో తేరుకుని అతని వేపు తిరిగి, "అగు దొంగా , నా గొలుసు , నా గొలుసు !" అంటూ అరిచింది.

అమెకు మామూలు కోపం స్థానే పట్టరాని అగ్రహం వచ్చింది. అతని వెంట పడింది 'దొంగ, దొంగ' అంటూ అరుస్తూనే. జనాలు దుకాణాల్లోంచి బయటకి వచ్చారు. చిన్న మరమ్మత్తుఖానాల వాళ్ళూ బయటికొచ్చి అటూ ఇటూ నిలబడ్డారు. ముందుకు రాకుండా, జరుగుతున్న దాన్ని విస్మయంతో చూస్తూ.

అతను ఊహించిన దానికన్నా చురుగా ఉంది ఆమె స్పందన. కొద్ది అడుగుల్లోనే తనని అడ్డుకుని ఎదిరించిందామె. బహుశా ఒక దొంగను ఒక మహిళ అంతలా పట్టుదలతో ప్రతిఘటిస్తుందని తాను అనుకుని ఉండడు. తప్పించుకోడానికి గింజాయించుకోవడం మొదలెట్టాడు. నింగిలో సూర్యుడు పైకొచ్చి అందరి తలలపైన భగ్గుమనిపిస్తున్నాడు. ఎండ అతని చెమట్లు కారుతున్న మొగం పై కూడా గట్టిగానే పడుతోంది, చేతిలో గట్టిగా పట్టుకున్న గొలుసు ఎండలో మిలమిలా మెరుస్తోంది. దానికి వేలాడుతూ ఒక బంగారు ముద్రా కూడా ఉన్నది, ఆ ముద్ర పై బాబెల్ గోపురం ఒక వేపున, మరో వేపున శిలా ఛత్రం ప్రతీకలున్నాయి. ఆమె జీవితం అంతా ఎక్కడో ఓ చోట నగలు పెట్టేసి మర్చిపోతూనే ఉన్నది, అలా జరిగినప్పుడు వాటి విలువ గురించో, తన మతి మరపుకో ఆమె పెద్దగా బాధ పడ్డది లేదు. అయితే, ఈ సారి, తన కళ్లెదుతుగుండానే, ఎవరో గుంజుకు పోతూ ఉంటే ఎవరో, తన ఆత్మనే దొంగిలిస్తున్నంత పౌరుషం వచ్చింది తనకి.

పళ్ళు బిగించి, ఆమె ఆ దొంగతో కలబడి, తన చేతిని తను పారిపోకుండా దాచి, అడ్డం పెట్టి, దాదాపు అతన్ని దొరకబుచ్చుకున్నది. తను ఆమె వేపు తిరిగాడు గిరుక్కున, అలా తిరగడంలో కుడి కాలు పట్టు తప్పి జారాడు. అలా జారడం వలన ఆమెకు తన చొక్కా అంచు దొరికింది. గభాలున పట్టుకున్నదామె. చొక్కా వీపు దాకా పైకి లేచిపోయింది ఇద్దరి పెనుగులాటలో. తాను జారీ పారిపోదామని ప్రయత్నమైతే చేశాడు కానీ సాధ్యం కాలేదు.

చుట్టూతా కందిరీగల్లా మూగిన జనాలలో ఏ ఒక్కరూ సాయం చేయడానికి ముందుకు రాలేదు. అలా స్థాణువుల్లా మతి పోయినట్టు నిలబడ్డారు. మళ్ళా ఆమె వరుస అర్తనాదాలు చేసింది "దొంగ, దొంగ నా గొలుసు నాకిచ్చెయి"

ఉన్నట్టుండి తనో కత్తి తీశాడు రహస్య జేబు లోంచి. కత్తి ఆమె మొహంలో ఆడిస్తూ ఆమె వేపు దగ్గిరగా తిరిగాడు, . చుట్టూ ఉన్న జనమందరూ, అడుగులు వెనక్కు వేశారు. ఆ పాదాల అలికిడి వినిపిస్తోందామెకు. చుట్టూ ఏవేవో గొంతులు ఆమెను హెచ్చరిస్తూ ఏం చేయాలో చెప్తూ

"వెనక్కు తగ్గు వాడి దగ్గర కత్తి ఉంది "

"పెర్రీ వాడు నీ మొగాన్ని చెక్కేస్తాడు"

"నువ్వా బలహీనురాలివి ఎంత సాహసం నీకు"

"మొండి రకం లాగుంది"

ఆమె మొగం మరింత బిగుసుకుని, సాధారణంగా నిమ్మళంగా ఉండే ఆమె, తన లోపలనుంచి ఏదో బ్రహ్మ రాక్షసి ఎగదోస్తున్నట్టుగా స్పందించింది. ఎంతో ధైర్యం కలిగినట్టు, ఒక్క క్షణమైనా, ఏమి ఆపద జరుగవచ్చో అన్న శంకే, ఆమె తలపుల్లోకి రాలేదు. ఆమె వెనక్కి తగ్గనూ లేదు. ఆ మరమ్మత్ దుకాణాల్లో పనిచేస్తున్న ఒక యువకుడు ఆమెకు సాయం రాబోయాడు , కానీ చుట్టుపక్కల వారు అడ్డుకున్నారు, అగొంతుల్లో వివేకం కన్నా ఎక్కువ హింసే కనిపించింది ఆమెకి.

"చద్దామనుకుంటున్నావా ఏమిటి? ఆ గొడవేదో ఆమెనే పడనీ ఈ రచ్చకంతా ఆమే కారణం, తన మొండి తనానికి తనదే బాధ్యత" అంటున్నారు సన్నని, భయం నిండిన పీల గొంతులతో. వారంతా ఆమె చుట్టూ భయగ్రస్తమైన పిట్టల్లా అల్లాడుతున్నారు. "వాడిని ఎదిర్చి లాభం లేదు, చూసారా, వాడి వద్ద కత్తి ఉన్నది" అన్నారింకొందరు ఏమి చేయాలన్నా అశక్తత ధ్వనించే స్వరాలతో.

వారి లొంగుబాటు ధోరణి, ఆమెలో మొండి ప్రతిఘటనను పెంచిందింకా. లోపలి ఒక గుడ్డి ఉద్రేకం రగుల్తూంటే, ఆమె తన గోళ్లే ఆయుధాలుగా, చేయి విప్పి వాడి పై దాడికి దిగింది. చేతిని లాఘవంగా



తిప్పుతూ, గీరేస్తుందేమో అనిపించేలా వాడిని భయానికి గురి చేసింది. " లోకంలో ఉన్న ఎన్ని ఆయుధాలైనా వీడి దగ్గర ఉండనీయండి, నా గొలుసిచ్చే దాకా నేను వదిలేది లేదు " అని బొబ్బ పెట్టింది.

ఆ క్షణాన వాడు ఆమె వేపు తిరిగాడు కోరలు సాచిన అడవి జంతువులా కచ్చతో వాడి కళ్ళలో, ఆమె ప్రతిరూపం మెరుస్తూ కనిపించిందామెకు "ఎంత మొండి దానివే చెప్తానుండు" అంటూ గబగబా ఆమెను పిడిగుద్దులు గుద్దాడు మొగంపై. నిలబడే పట్టు తప్పి కిందకు జారిపోయిందామె. అయినా వాడు కొడుతూనే ఉన్నాడు ఆమె చేతిలోంచి అతని చొక్కా కూడా సడలి పోయింది. పూర్తిగా విడిపించుకున్నాడు. అపుడా పంది వెధవ ఆమెను కాలితో తన్నాడు ఒకసారి, రెండుసార్లు, ఆ తాపులకు ఆమె గిలగిల్లాడుతుంటే, చుట్టూ నిల్చునే ఉన్నారు పిరికిగా జనాలు. తన్నేసి పారి పోయాడు.

వెంటనే లేచి నిలబడిందామె.వాడిని వెంటాడుతూ వెళ్లింది పరుగున, జుట్టు చెదిరి, ముక్కంట నెత్తురోడుతూ, బట్టల నిండిన ధూళి, దుమ్ముతో. పరిగెట్టింది "నా గొలుసు" అంటూ అరుస్తూ అప్పటికే, వాడు మోటారు సైకిల్ పై వేచి ఉన్న తన తోటి దొంగతో, కలిసి అదృశ్యమై పోయాడు. అప్పుడు గ్రహించింది ఆమె, ఇదంతా వాళ్ళు ముందస్తు ప్రణాళిక ప్రకారమే చేశారని.

నీరసం ఆవహించి, ఏడుస్తూ, మోకాళ్ళపై కూలబడి పోయిందామె. ఎంతో అవమానం ఆమె ఒంటినిండా ప్రసరించినట్టుగా తోచింది. ఆ వీధిలో నివసిస్తున్నందుకు ఆ అవమానం. తమ వీధి జనాల లొంగుబాటు తనం, ఆ దొంగ చేసిన దానికన్నా ఎక్కువ బాధాకరమైంది ఆమెకి. తన చేతకాని తనం నుంచి వచ్చిన విషాద భారం ఆమెకు కైరో వీధుల్లో మానభంగానికి గురయిన యువతికి దారిన పోయే ఏ ఒక్కరూ సహాయం చెయ్యక పోయిన సంఘటన గుర్తుచేసి, ఇంకా వంద రెట్లు పెరిగింది. వీళ్ళకు మనసులు మూసుకుపోయాయి. కళ్లెదురు గుండా జరిగేది ఎక్కడో సినిమా లో చూస్తున్నట్టు చూస్తూ వినోదించడంలో వీళ్ళకు సంతృప్తి ఉన్నది.

ఆమె అలోచనలు గతంలోకి పరుగులుతీసాయి. ఒక సందర్భంలో ఒక అడ ఒంటె పై జరిగిన దాడికి ప్రతీకారంగా అరబ్ ప్రజలు నలభై ఏళ్ల పోరాటం చేశారు. ఆ ప్రజల అవమాన స్పృహ ఎరిగిన దానిలా ఇప్పుడు ఆమెకు లోపల ఏదో చల్లబడి, గట్టిపడిపోయినట్టు గా తోచింది. అప్పుడే, మధ్యాహ్న నమాజు ప్రార్థనలకు పిలుపు వినవచ్చింది. అతని గొంతు ఆమెలోపలి వేదనను పలుకుతున్నట్టుగా, ఆ స్వరంలోని పరిశుద్ధత, గాయపడిన తన మనసుకు కొంత ఔషధ ప్రాయంగా తోచింది ఆమెకు.

ఆమెను ఓదార్చడానికి, జనాలు ఆమె చుట్టూతా మూగారు.అయినా ఎవరూ ఆమె కళ్లలోకి సూటిగా చూడ్డం లేదు.

"జరిగిందానికి మాకు బాధగా ఉన్నది"

"నిన్ను నువ్వలా ప్రమాదం లోకి నెట్టేసుకోకూడదు"

"మరీ మొండివి కాకపోతే, ప్రమాదం నోట్లో తల పెడతావా?

"ఏమైతేనేం అపద తప్పింది కదా ఇక నుంచి జాగ్రత్తగా ఉండు"

"విలువైన వస్తువులు దాచ కోవాలి అలా బట్టబయలు చేయకూడదు"

అవమానం రగుల్తూ ఉంటే ఆమె తలెత్తి జనాల వేపు చూసింది, అనిపించిందామెకు వారికి, తనకు మధ్య ఏదో ఒక కనిపించని గోడ ఉన్నట్టు. మెల్లగా లేస్తూ ఉండగా , ఇంకా ఇందాకటి ఘర్షణ అనవాళ్ళు దుమ్ము, ధూళి నెత్తుటి చారలు ఆమె మొగం పై ఉండగా ఉన్నట్టుండి అప్పుడో గొంతు

"కాస్తైనా సిగ్గుందా - నలుగురిలో నవ్వుల పాలయ్యావు. భ్రష్టా!"

గిరుక్కున చుట్టూ తిరుగుతూ చూసిందామె ఎవరా అన్న మనిషి అని , వారందరి ముఖాలు పరిశీలిస్తూ అరిచింది కటువుగా, బాధగా - "దమ్ము , వెన్నెముక లేని పిరికి వెధవల్లారా!మన రక్షణ మనం చేసుకోవడం నవ్వుల పాలయ్యే విషయం ఎప్పటినుంచి అయ్యిందిరా ?"

ఆమె మాటల ధాటి అక్కడ గుమి కూడిన వారందరిపైనా ప్రభావాన్ని ప్రసరించింది.

ఆమె తమ ఇంటివేపు నడవడం మొదలెట్టింది ఒంటరిగా ఎన్నో భ్రమలు, భ్రాంతులు తొలగిపోయి తేలికపడ్డట్టుగా ఉన్నది ఆమె మనసు. మబ్బుల మాయ పొరల నుంచి బయటకొచ్చి తన వంతు ఎండ మండిస్తూ పైనుంచి సూర్యుడు కూడా ఆమె పై తన ద్వేషాన్ని కురిపిస్తుండగా, ఆ చండ గ్రీష్మంలో, నిలకడగా అడుగులేయ ప్రయత్నిస్తున్నది.

ట్యూనిసియా (అరబిక్) కథ రషీదా ఎల్ చార్నీ
-తెలుగుసేత రామతీర్థ

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

పైరపంట
సంక్రాంతి ముచ్చటలు
గీతమాలిక

ఏమి సుబ్బయా! మీ వార లెపుడు లేచి, యెపుడు చేసిరి యీపను? - లపుడే కమ్మకమ్మగా సాగె మీ ఇంట గారెముక్కలుడుగుకువాసన- ఈ రాత్రి నడుమువాల్చి నట్లె తోంచుటలేదు మీ యాండువారు!-ఎన్ని మ్రుగ్గులు! - తోరణాలెన్ని! - యెన్ని యెన్ని పూలదండులు! - పండుగెల్ల వచ్చి, నీటుగా నేండు మీ యింటం బీంటవెట్టె గోటుగా నేడు మీ యింట గొలువుదీరె

రావయా! రామభద్రయా! రాక రాక, వచ్చితివి మంచివేళకే! - బాగు! బాగు! - బల్లమీందం గూర్చుండుము! - పనులు తేలి, వచ్చెనా? - పొండి కలదుగా? - బావగారు తిందు రొకపట్టుగారెలు తెచ్చి పెట్టు, మోసి - జానకీ ! - గిన్నెకుం బోసి నేయి కూడం గొనితెమ్ము - భద్రయా! క్రొత్త చోటు, గాదు - కానిమ్ము - వెనుకాడంగాం బనేమి?

చాలు నిక జాలు సుబ్బయా ! చాలు- నాది, కడుపు గాని చెఱువు కాదుగదా?-బలే తెగింపుచేసితి - వౌనులే ! గింజ లెన్ని, రాలె నీ యేండు నీ-కహొ ! నాలుగైదు కట్టితివి పెద్దపురులు - సంక్రాంతి సిరులు, సర్వమును నిన్ను జేరె - సుత్సాహమునకు నెట్టి కొఱంతయు లేని నీ విపుడు లక్ష్మి, విందు లైనను జేసెద వందఱకును కాదు భద్రయా! దైవము కలసివచ్చి, జాయువానలు కురిసె నీ సాలునందు విసమువంటి తప్పుడుగాలి విసరదాయెం-బలియు నెందయు వాలుగా సాగె - మఱియుం బంటకాల్వల ముఱుగుకాల్వలను దీర్చి, మంచివిత్తుల నెరువులం బంచి పెట్టి నాటునకుం దగ్గసూత్రముల్ తేటపఱిచి, తెగులు నరికట్టుమందులు తెచ్చియిచ్చి యల్పమైన వడ్డీలకు నప్పు లొసంగి, దొరతనమువారు పెక్కురీతులను సేద్య

గాంద్రకున్ దోడుపడినారు గానం బంట, గొప్పగాం బండెం - దొండలు గ్రుద్దు పెట్టు పొలము లీనాండు బంగారు భూము లయ్యె - నోడలు వంచి కష్టించుట కొప్పుకొనని సోమరుల చేలసంగతి కేమిగాని, చెమ్మటోడ్చి భూదేవిని నమ్మికొలుచు కాంపులపొలాలు వరహాలకాపు గాచె - వెనుక నెకరాన కొకపుట్టి ఘనము గాని ఇప్పుడో రెండుపుట్టిన నేమి గొప్ప? - యెంతకాలము తెల్లవాం డేలలేదు?- నాండు మనకిట్టిమే లొనగూడెనా? - మ, హాత్ముం డాగాంధిగారిపుణ్యాన యుగయు గాల పాపము లన్నియుం గూలి కూలి, బానిసముద్రాడు తెగి పీడ వదలి వచ్చె దేశమునకు స్వరాజ్యము-దిక్కు మ్రొక్కు, లేనిపల్లెల నొక పొంగు కానిపించె

నిజము నీ వన్న దంతయు నిజము- కాని, సుబ్బయా! గోడకుం బునాది శూన్యమయ్యెం- బంట పెరింగె -నూరూరను బారశాల, పుట్టె - బాటలేర్పడె - బారు బారు మనుచుం బరుగుదీయుచునుండెను బస్సు - లింట, నింటం దళతళలాడుచు నెగసె మెఱపు దీపములు - లోపములు పెక్కు తీఱెం-గాని, నీతినయమూలు దిగజాఱె జాతిలోనం - బొలము పండినం జాలునా? - బుద్ధికూడం, బండవలయుంగదా; - తనబాగు తప్ప నిరుగుపొరుగువారల బాగు నెంచువాండు, దిక్కు నా నేండు నూటికి నొక్క డైనం?- బట్టణాల నరే! మనపల్లెలందు, నెంతస్వార్థము! - తలబిఱి సెంతపెరింగె! - నెంతయీసు! - దురభిమాన మెంతరేంగె!-, నెంతకుట్ర! - యసత్య మ దెంత హెచ్చె!- నేగతికిం బోవునో దేశ-మిది యధర్మ, మనిన పెద్దలమాటకు నావగింజ పాటివిలువయు లేదాయెం-బల్లెపల్లె, కేర్పడె మురాలు నాలుగై-దేమి బావు కొనుటకో చిన్న పదవికింగూడ వేలు, కుమ్మరింతురు మొనగాండ్రు కొండ్ర నమ్మి-కూటికిని గుడ్డకును లేక గోడుగుడుచు, పేదవంత కుం జూదరు - వీరుయందు లేదు దయ -లేదు ముంజూపు-లేదు ప్రేమ-, లేదు వినయము- లేదు మర్యాద-లేదు పాపభీతి-యీమూంకను బాగుపఱుచు, నాథుండెవ్వండో తెలియక బాధపడెద

భద్రయా! నాకుంగూడ నీ బాధ కలదు-, కాని మన మేమి సవరింపగలము? - నేటి యోగడము లాప భావేమహర్షివంటి, వారె సతమతమగుచున్నారు - నూఱు చట్టములు వచ్చినను మాఱునట్టి తెగులు, కాదు కా దిది- కాల మొక్కటియె చక్కం జేయవలయును దీని - నమ్మాయి! జాన, కీ! యెచట నుంటివో యింతపాయసమున దీసికొనిరావె! బావకు-దీనింగూడ, భద్రయా! పుచ్చుకొను- మావుపాలతోడ వండి రీపాసెమును - మాకు రెండు కోడె, దూడ లీయేండు పుట్టెను -జూడు మవిగొ! - బంటమెడ ముద్దమూపుర మంటుబొడ్డు, ముట్టెకుఱుచ గుజ్జుపుగిట్ట పొట్టి తోక వెన్నుబారు కాటుకకన్ను చిన్న చెవులు, వెల్లవన్నెయు జోడుగా వెలసి దూడ లచ్చముగా రామలక్ష్మణులట్లె యుందుం - గోరతలకట్టు వచ్చెనా కోరందగిన కవళికలు వీని కిం కేమి కలవు చెపుమ! - వామిదిబ్బను బూచిన బంతిపూల నెల్ల మీ పిల్ల లీఱతకే యలంక, రించినారయా!- యివి కాడిక్రింది కెపుడు వచ్చునో భాగ్యములు పండివచ్చు నవుడు,

మంచిమాట వింటిని - మఱి మాఖమాస, మందు మనజానకికి వివాహమును జేయు దృష్టిలో నుంటివా? -తగ్గ యాడుకూడ, వచ్చెగా? పిల్లదాని - కేవంకనైన నైనసంబంధ మున్నదా? - యదియు నిదియు, నడిగితిని సుబ్బయా! కోపపడెదవేమొ!

బెదరకుము! తప్పు లేమిచెప్పితివి? - కాని, మాటలా యాడుపిల్లకు మనకుటుంబముల వివాహము? భద్రయా! పొలము నగలు, కానుకలు కట్నములు హద్దులేనిఖర్చు లెన్నియో చూడవలెంగదా!- మన్ను మిన్ను, బోరుకొనున్నట్లు కట్నాలు పుచ్చుకొనుట తగ దనుచు నుపన్యాసాలు దంచినట్టి, దేశభక్తులే, చట్టాలు తెచ్చినట్టి పెద్దలే చాటుచాటుగా బిడివఱయ మూడ్చి, బిఱ్ఱబిగిసి తెగించి మాపిల్లవాని కెకరమునకు రెండెకరాల ని మ్మటంచు, విద్యకై కొన రొక పదివే లటంచు బేరములు చెప్పసాగి-రీ పెండ్లిచదువు, కూటికా గుడ్డకా-యున్నకొండ్ర నమ్మి యెదురుపెట్టి యుద్యోగము లీడ్చువారి, బ్రదుకు నెవ్వరెఱుంగరు?-పిదపబుద్ధు లేర్పడెన్ బ్రజ- కీదాహ మెట్టులున్న, మంచిమనువు కావలెగదా! - మాకు నైన వారిలో జతపడుకుఱ్ఱవాడు లేదు, వాడవాడల మే మాడనాడ గొన్న జాడలను దీసితిమి గాని సంప్రదాయ, మున్నవియ్యము తగులదే - దెన్ని లక్ష లాస్తి యున్నను గుణగణా లమరనపుడు, నేను దలయూపజాల-నే మౌనా కొనకు

కథ యిదా? చెప్పినాదవుకావు- నీకు, దగిన యల్లుడు మా పినతల్లికొడుకు కల డయా! - నేటి చిలిపిపోకడలు వాని, కంటలే- దెంతచదివిన నతడు పొలము పాటు మానడు- వేషాలనీటు మరగి, కులుక నొల్లడు బురద నాగలియు దున్ను నప్పనము సేద్యగాడుగు నందఱకును, మంచివాడుగా మెలగును-మా గిలియును మెట్టయును నాలు గరకల గట్టికొండ్ర, వాని కున్నది - పదివేలు వడ్డీమీద నడుచుచున్నవి-బలగ మెంతయును గలదు- పెద్ద లోగిలి కలదు- నీయొద్ద మిగుల బుచ్చుకొనువాడు కాదు- నీబుద్ధి కితడు, నచ్చు ననుకొందు-జూచిరావచ్చు నీవు

-తెనుగు లెంక తుమ్మల సీతారామమూర్తి

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం సోమవారం 15-1-2018

వైభవంగా స్వామి వివేకానంద 155వ
జయంతి ముగింపోత్సవం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
శ్రీ స్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతి రంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీడర్ దినపత్రిక ఎడిటర్ వీవీ రమణమూర్తి పాల్గొని మాట్లాడారు. సంస్థ చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. మహిళలు, వారి సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా వన్‌టౌన్ ఎస్సైలు వెంకటరావు, రామారావు, ప్రముఖ న్యాయవాది శ్యామ్‌కుమార్, గోడి నరసింహాచార్య, కొల్లూరి రాము, చింతపల్లి పోతరాజు, బండారి గజపతి స్వామి, ఎంఎస్‌ఎన్ పాత్రుడు, పొన్నాడ సత్యవంతరావు, డిఎస్ అగర్వాల్, ఎండి సాధిక్, వాసుపల్లి కోండదరావు, ఎస్ రవీంద్ర, ఇల్లారాజు, సంస్థ సభ్యులు సూరాడ అప్పారావు, పి అప్పలకొండ, డి రాజు, వి ఉమాదేవి, భానోజీరావు, ముత్యాలరావు, సత్తిబాబు, గోవింద్, ఎల్లారావు, నూకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థకు సేవలు అందించి మహిళలను ఘనంగా సత్కరించారు.









స్వాతి ప్రమోటర్స్ భోగి సందడి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
భోగి పండుగ సందర్భంగా స్వాతి ప్రోమోటర్స్ ప్రధాన కార్యాలయం దరి భోగి మంటలు వెలిగించిన స్వాతీ ప్రోమోటర్స్ చైర్మన్ స్వాతీ క్రిష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగీ భోగభాగ్యాలతో, సంక్రాంతి సిరులు, కనుమతో అందరు కలిసి మెలిసి ఆనందోత్సవాలు నడుమ ఈ సంక్రాంతి పండుగ జరుపుకోవాలని, విశాఖ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎం.డి రమేష్ రెడ్డి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నేవీ వారోత్సవాలు



విశాఖ సిటీ,న్యూస్‌లీడర్:
తూర్పు నావికాదళ ఆద్వర్యంలో 48వ నేవీ సోల్జర్స్ వారోత్సవాలు ఆదివారం నేవీపేరెడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. చీఫ్‌స్టాఫ్ ఆఫీసర్ రేర్‌అడ్మిరల్ దీపక్ కపూర్ ముఖ్యఅతిధిగా పాల్గొని గౌరవవందనం స్వీకరించారు. డివి సుషాంత్ ఆధ్వర్యంలో డ్రిల్, సైలింగ్, రైఫిల్‌డ్రిల్, బోటుపుల్లింగ్, రిగ్గింగ్ వంటి విన్యాసాలు నిర్వహించారు.. నేవీఅధికారులు, సుమారు 1000 నేవీకుటంబీకులు నేవీకెడెట్ శిక్షకులుగా వున్నారు.వివిద విభాగాల్లో 2017-18 సంవత్సరంలో ప్రత్యేకప్రతిభ కనబర్చిన సోల్జర్స్ పి.వంశీ, పి.దేవిక, సీహెచ్ మారుతీ, సాయి మౌనికలకు దీపక్ కపూర్ అవార్డుల ప్రధానం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రగతికి నేవీసోల్జర్స్ చేస్తున్న కృషి,త్యాగం మరువలేనిదన్నారు.ఎన్‌సీసీ శిక్షణపొందిన విద్యార్ధులకు క్రమశిక్షణతో, ఆత్మస్థైర్యంతో వుండే నేవీ సోల్జర్స్‌లా తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.1938 మే 13తేదీన ఉమ్మడి భారతదేశంగా వున్నప్పుడు కరాచీలో మొట్టమొదటి సీకేడెట్ కార్ప్స్ ప్రారంభమైందన్నారు. దేశవ్యాప్తంగా 11 శిక్షణా కేంద్రాలున్నాయన్నారు. విశాఖపట్నంశాఖ 1970 జనవరి 18 తేదీన ప్రారంభమైందన్నారు .ఐఎన్‌ఎస్ సర్కారులో ఇప్పటికి 1300 కేడెట్స్ నమోదైవున్నారని తెలిపారు. 10నుంచి 12సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలకు నౌకా క్రమశిక్షణలో ప్రాధమిక శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి కలవారు ప్రతి జూలై నెలలో సర్కార్స్‌నేవల్‌బేస్ యందు ప్రవేశాలు నమోదుచేసుకోవాలన్నారు.

క్రీడలు ఆరోగ్యకరం



డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో ఇంటర్నల్ డబల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి, రెండోవ వరుసుగా సీతారాం యాదవ్, పిఎన్. మూర్తి, శ్రీను విజేతలుగా నిలిచారు. వీరికి ముఖ్య అతిధిగా హాజరైన ఎయూ పిజికల్ ఎడ్యూకేషనల్ విభాగం హెడ్ విజయ మోహన్ విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యకరమని విజయ్‌మోహన్ తెలిపారు

సోనోవిజన్ లక్కీడ్రాలో విజేతలకు బహుమతులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
సోనోవిజన్ సంక్రాంతి డిసౌంట్ సేల్ సందర్భంగా కొనుగోలుదారులకు లక్కీడ్రా ద్వారా బహుమతులను అందజేశారు. విశాఖ, మధురవాడ షోరూంలలో వస్తువులు కొనుగోలు చేసిన వారి కూపన్లను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఇందులో మాధవధార వుడా కాలనీకి చెందిన కె చౌదరి హోండా ఎమేజ్ కారును గెలుపొందారు. చిన వాల్తేరుకు చెందిన బి ఆనందరావు ఎల్‌ఈడీ టీవీని, ఎంవిపి కాలనీకి చెందిన ఎం మల్లికార్జునరావు, రిఫ్రిజిరేటర్‌ను, మద్దిలపాలేనికి చెందిన కె రమణ వాషింగ్ మిషన్‌ను గెలుచుకున్నారు. వీరికి ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పి భాస్కరమూర్తి తదితరులు పాల్గొన్నారు.



లక్కీ డ్రాలో గెలుపొందిన విజేత కూపన్ చూపిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

ఘనంగా శోభన్‌బాబు జయంతి

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: పట్టణంలో విజయరామరాజుపేటలో శోభనబాబు సేవా సమితి అధ్యక్షులు ముగడ అప్పారావు (బీఎస్‌ఎస్‌ఎల్) ఆధ్వర్యంలో నటభూషన్, శోభనబాబు 83వ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలకారాము, బొట్టా నాయుడు, బొబ్బిలి అప్పారావు, ఆళ్ల రామకృష్ణ, పిల్లి బుజ్జి, విల్లూరి రమణ, సూరిశెట్టి రాజు, పల్లా సత్య అప్పారావు, బొబ్బిలి సాంబ, బొబ్బిలి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధి ఘనత ఎమ్మెల్యేదే

మండల పార్టీ అధ్యక్షుడు పచ్చికూర రాము



ఎమ్మెల్యే పీలాను కలిసిన మండలపార్టీ నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ బాటలోనే తమ పయనమని అనకాపల్లి మండల టీడీపీ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎమ్మెల్యే పీలా స్వగృహంకు వెళ్లి పార్టీనేతలు, కార్యకర్తలు వెళ్లి సంక్రాంతి పండగను పురస్కరించుకొని శుభాకాంక్షలను తెలియజేశారు. పార్టీనేతలంతా స్వయంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పచ్చికూరరాము మాట్లాడుతూ అనకాపల్లి మండల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్లు, కళ్యాణ మండపాలు, బస్టాప్‌లు తదితర సౌకర్యాలను కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మండలంలోనే కాకుండా నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలను మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే పీలా గెలుపునకు తమంతా సమిష్టి కృషితో పనిచేస్తామని రాము తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో జెడ్పీటీసీ పల్లెల గంగా భవానీ, సర్పంచులు మేడిశెట్టి రాధా నూకరాజు, రేఖా రమణమూర్తి, కోట్ని ఈశ్వరరావు, అర్జా ప్రేమకుమార్, సంబారు శ్రీను మాజీ ఎంపీపీ రొంగలి శ్రీరామ్మూర్తి, టీఎస్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్ని బాలాజీ, పాల సంఘం అధ్యక్షులు సూరిబాబు, నాగరాజు, అర్జునరావు, పార్టీ నాయకులు సుంకరి చంటి, కరణం శ్రీనివాసరావు, చెక్కులన్న, సిరసపల్లి సన్యాసిరావు, కశిరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముత్తుపాటి గోపాలరావు, కసుమరెడ్డి గోవిందు, పాపారావు, కుంచంగి ఎంపీటీసీ భాస్కరరావు, క్రాంతి, మాజీ ఎంపీటీసీ పందూరి కోటేశ్వరరావు, జెర్రిపోతుల శ్రీను పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీతలహరి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి ఆధ్వర్యంలో పవిత్ర ధనుర్మాస సందర్భంగా గాంధీనగరం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నందు సంగీతలహరి కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు శ్రీరేజేటి చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్, గాయని కుమారి, సోమేశ్వరి, ఈశ్వరరావు పాల్గొన్నారు.



సంగీతలహరిలో పాల్గొన్న డాక్టర్ విష్ణుమూర్తి

అంబరాన్నంటిన భోగి సంబరాలు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
తెలుగువారి పండగలలో అతి పెద్ద పండగనైన నాలుగు రోజులు జరుపుకునే సంక్రాంతి పండగ మొదటి రోజు భోగి పండగను ఆదివారం ప్రతీ పల్లెలోను ఆనందోత్సవంగా చేసుకున్నారు. తెల్లవారక ముందే వేకువజామునే లేచి ఇంటిల్లిపాది సున్నిపిండితో నలుగు పెట్టుకొని, తలంటు స్నానం చేసి కొత్త బట్టలు వేసుకొని గ్రామస్తులంతా ఒక్కచోటుగా చేరి భోగి మంట వేసుకోవడం ఆనవాయితీ. ఈ భోగి మంటలో ఆవు పిడకలు వేసి, భోగి చుట్టూ ముగ్గులు వేసి డప్పుల మోతతో భోగిమంటను వెలిగించారు. గోపూజలను కూడా నిర్వహించారు. గ్రామస్తుల సంప్రదాయంగా చేస్తున్న ఈ పండగలు ఎలమంచిలి పట్టణంలో తులసీనగర్ రామాలయం వద్ద భోగి సంబరాలలో స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా భోగి చుట్టూ కోలాటం వేశారు. గ్రామస్తులంతా ఐక్యతను చాటేందుకు సామూహికంగా ఒకటే భోగి వేసి అక్కడ భజనలు చేసి అక్కడున్న రావి, మర్రి, వేప చెట్లకు ప్రత్యేక పూజలు చేసి గోవులను పూజించారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శాఖ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు పార్థసారధి, ఏవీ రెడ్డినాయుడు, యల్లయ్యలు పాల్గొని భారతదేశ సాంస్కృతిక సాంప్రదాయాలు గురించి తెలిపారు. ఇలాగే మండలంలో అన్నిచోట్ల భోగి మంటలతో గ్రామాలలోకి సంక్రాంతి వెలుగులు తెచ్చారు.

అనకాపల్లిలో.. పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలా భోగి మంటలను వెలిగించి భోగి పండగను ఘనంగా నిర్వహించారు. చిన్నపెద్ద అనే తేడా లేకుండా భోగి ఉత్సవాలను ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో కర్రివారి వీధి,



ముగ్గులు వేస్తున్న యువతులు

విజయరామరాజుపేట, కోట్నివీధి, వేల్పువీధి, పరమేశ్వరిపార్కు, పలు చోట్ల భోగిమంటలను వెలిగించి ఆనందోత్సవాలతో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా మండలంలో అన్ని పంచాయతీలలో భోగి మంటలను వెలిగించి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద దిటికెల భజనలు, సాముగారిడీలు, నేలవేషాలు తదితర నృత్యాలతో సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈవో దివాకర్, అన్నిశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా దేవాదాయ ధర్మదాయశాఖ ఆదేశాల ప్రకారం స్థానిక దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ ఎస్.సుజాత, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో టీఎస్‌ఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... మాడుగులలో ఆదివారం ఉదయం పంచాయతీ సామాజిక భవనంలో సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి, దంగేటి సూర్యారావు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ కృష్ణ, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజు, ఎంపీటీసీలు ఉండూరి దేముడు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా జ్యోతిని వెలిగించి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి భోగి మంటలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్, దంగేటి సూర్యారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సంక్రాంతి సంబరాలు జరపాలని ఆదేశాలు జారీ చేసిందని, మండలంలో ప్రతీ



కర్రివారి వీధిలో భోగిమంట

గ్రామంలోను సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంత మంది కళాకారులు కాళ్ల బుచ్చిబాబు, మైచర్ల జగ్గారావు, పుట్టా నానాజీ, ఎంఎం దాసు, పదాల రమణలను ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ప్రముఖ కవి గీతా సతీష్ సంక్రాంతి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనాధు మధు, మరువాడ ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చదరం రామ సత్యనారాయణతో పాటు పంచాయతీ కార్యదర్శులు, వెలుగు, అంగన్వాడీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. భారత నిర్మాణసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అమ్మవారి సతకం పట్టు వద్ద ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ముగ్గులపోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి బహుమతులు అందించారు. 60 మంది ఆర్మీ సోదరులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కబడ్డీ పోటీలు, సాంప్రదాయ దుస్తుల ప్రదర్శన, డ్యాన్స్ బేబీ డ్యాన్సు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీరవల్లి అగ్రహారంలో శివదుర్గా యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగి మంటలు వేసి ముగ్గుల పోటీలు, ఉట్టి మహోత్సవం, దుమ్మురేపే డ్యాన్సు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

కశింకోటలో... కశింకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఎంపీడీవో బీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ముఖ్య అతిథిగా ఎంపీపీ పంచదార్ల లక్ష్మి పాల్గొని ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సాంప్రదాయాన్ని ముగ్గులు పోటీలను తిలకించి ముగ్గుల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పండగ బాగా జరుపుకోవాలని, సాంప్రదాయాలను కాపాడాలని ఆమె కోరారు.

బుచ్చెయ్యపేటలో... మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆదివారం భోగిపండుగను నిర్వహించుకున్నారు.



భోగిమంట వద్ద భక్తులు

గ్రామాల్లో ప్రజలు వేకువజామునే లేచి తల స్నానాలు చేసి భోగిమంటలు వేశారు.మహిళలు తమ ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేశారు.పట్టణ ప్రాంతాలలో స్థిరపడినవారు సంక్రాంతి పండుగకు తమ స్వగ్రామాలకు చేరుకున్నారు. పల్లెల్లో సంక్రాంతి సందడి నెలకొంది. గ్రామాలు కళకళలాడుతున్నాయి.

ఎర్రవరంలో... ఏటా మాదిరిగానే మండలంలోని ఎర్రవరంలో ఈ ఏడాది కూడా సంక్రాంతి సందర్భంగా ఆదివారం స్థానిక సర్పంచ్ తమరాన దాసు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పలువురు మహిళలు, యువకులు ఉత్సాహంగా ముగ్గులు వేసి పోటీలలో పాల్గొన్నారు.ముగ్గులను పరిశీలించిన గ్రామపెద్దలు విజేతలను ఎంపిక చేసి, విజేతలకు, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ దాసు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పలువురు పేద వృద్ధులకు దుప్పట్లు,చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తమరాన దాసు, దొండా శ్రీను, అదర్రావు వరహాలబాబు,సాయం శేషు,దొండా వెంకటరమణ, కిల్లిసోమునాయుడు, ఆదిరెడ్డి నాయుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో... మండలంలోని పూడిమడక గ్రామంలో భోగి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లాలం భాస్కరరావు హాజరై సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు చేసిన పిండి వంటలను రుచిచూసి భాస్కరరావు, రాజాన రమేష్‌కుమార్, మేరుగు బాపునాయుడు, అంగన్వాడీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. సంక్రాంతి సాంప్రదాయంగా తప్పెడు గుళ్లు, చిడతలు, నృత్యాలు, భరతనాట్యం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లాలం భాస్కరరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి అందరికి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆనందాలు కలిగి ఉండాలని, దేవుడు ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో బలరాం, ప్రజా ప్రతినిధులు వాసుపల్లి అప్పారావు, ఉమ్మిడి అప్పారావు, మేరుగు అచ్చియ్య, సమ్మింగ లక్ష్మణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కొప్పాకలో భోగిమంట వెలిగించిన దృశ్యం

వృద్ధులకు చీరలు, బియ్యం పంపిణీ



వృద్ధులకు చీరలు, బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

కశింకోట, న్యూస్‌లీడర్:
సంక్రాంతిని పురస్కరించుకొని కశింకోట గ్రామంలో గవరపేట మధ్య వీధి శ్రీపవర్ గణపతి సేవా సంఘం, బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఆదివారం 200 వృద్ధురాళ్లకు చీరలు, బియ్యం, నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగు భీముశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీపవర్ గణపతి సేవా సంఘం ఇద్దరితో స్థాపించి ఈనాటికి పెద్ద సేవా సంఘమై సేవా కార్యక్రమాలు చేయుడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆనంద మాస్టారు. ఆర్‌ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, భీమరశెట్టి ముసలినాయుడు, పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట సత్యనారాయణ, మళ్ల సత్యనారాయణ, భాస్కరరావు, సంతోష్, ఆనంద్, కృష్ణారావు, జగన్, సూరి అప్పారావు, పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కళ్యాణం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
తెలుగునాట సంక్రాంతి శోభలు విరియవేల భోగభాగ్యాలతో సంక్రాంతి సంపదలతో కనుమ కనువిందుగా లోకకళ్యాణార్థం జరిగే శ్రీకృష్ణ గోదాదేవి కళ్యాణం పట్టణంలో విజయరామరాజుపేటలో శ్రీకృష్ణ మందిరం వద్ద ఆదివారం అంగరంగ వైభవం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శేషస్వామి పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో నలుగురు జంటలచేత కళ్యాణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాదాపు 300 మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉత్సవ మూర్తులను పురవీధులలో ఊరేగించారు. సాయంత్రం సారే ఊరేగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం సభ్యులు,



గోదాదేవికి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... పట్టణంలోను, మండలంలోని గ్రామాలలో ఆదివారం భోగి పండగను పురస్కరించు కొని రామాలయాల్లో గోదాదేవి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎలమంచిలి పట్టణంలో తులసీనగర్ రామాలయంలో జరిగిన గోదాదేవి కళ్యాణానికి విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు, పట్టణ టీడీపీ



కళ్యాణపుసారెను ఊరేగిస్తున్న భక్తులు

అధ్యక్షులు, ఆడారి ఆనందకుమార్‌లు పాల్గొనగా స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ కళ్యాణంలో కౌన్సిలర్ మళ్ల శైలజ, కొండబాబు దంపతులు కర్రి జానకీరామ్ దంపతులు కళ్యాణంలో కూర్చొని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. ఇలాగే పాతవీధి పెదరామస్వామి దేవాలయం, కొత్తపేట దేవాలయం, పేట బయ్యవరం, పులపర్తి, ఏటికొప్పాక తదితర గ్రామాలలో గోదాదేవి కళ్యాణం భక్తితో నిర్వహించారు. ఎలమంచిలి పట్టణంలోను, మండలం లోని గ్రామాలలో ఆదివారం భోగి పండగను పురస్కరించుకొని రామాలయాల్లో గోదాదేవి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎలమంచిలి పట్టణంలో తులసీనగర్ రామాలయంలో జరిగిన గోదాదేవి కళ్యాణానికి విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు, ఆడారి ఆనందకుమార్‌లు పాల్గొనగా స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ కళ్యాణంలో కౌన్సిలర్ మళ్ల శైలజ, కొండబాబు దంపతులు కర్రి జానకీరామ్ దంపతులు కళ్యాణంలో కూర్చొని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు.


వేంకటేశ్వరస్వామి ధనుర్మాస ఉత్సవాలు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండలంలోని కేజేపురం జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాపేటి రామకొండలరావు మాస్టారు ఆధ్వర్యంలో నెలరోజులు జరిగిన ధనుర్మాస ఉత్సావాలు ముగిశాయి. ఆదివారం ఉదయం కేజేపురం మెయిన్‌రోడ్డులో అవంతి కళాక్షేత్రం స్టేజ్‌పై శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రికి గోదాదేవి కళ్యాణం ఏర్పాటు చేశామని రామకొండలరావు మాస్టారు తెలిపారు. కార్యక్రమంలో ఆడారి సన్యాసిరావు, పుట్టా రాంబాబు పాల్గొన్నారు.



హోటల్ పరిశ్రమకు గడ్డుకాలం

❖ కేటరింగ్ రంగానికి అపూర్వ ఆదరణ ❖ కొణతాల గోపీకృష్ణ అంతరంగం



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
సంక్రాంతి పర్వదినం సందర్భంగా గోపీ ప్రతి సంవత్సరం వెయ్యి మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 'లీడర్' ప్రతినిధితో తన మనసులో మాట 30 సంవత్సరాలుగా హోటల్ రంగంలో దినదినాభివృద్ధి చెందానని, స్వయంకృషితో పైకి వచ్చానని, కుటుంబానికి అండగా నిలబడి ఆదర్శంగా నిలిచానని, ప్రస్తుతం హోటల్ రంగం (డిమనిటైజేషన్, జీఎస్టీ) వలన కుదేలు అయినదని, కేటరింగ్ రంగం బాగుందని చెప్పారు. ప్రభుత్వాలు తీసుకునే అనాలోచిన నిర్ణయాల వలన చిన్నచిన్న వ్యాపారులు నష్టపోయారని అన్నారు. యువత కూడా చెడు అలవాట్లకు బానిసై నిర్వీర్యమైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి అలవాట్లు, కుటుంబ విలువలు, ఆప్యాయతలు, తరువాత తరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దీనికి జర్నలిస్టులు నడుం బిగించి తమకలంతో యువతరానికి దిశ, నిర్దేశం చేయాలని కోరారు.

తాను చేసే మంచి కార్యక్రమాల వలన మిగిలిన వారికి ఆదర్శంగా తీసుకొని మనకి ఉన్నంతలో తోటివారికి సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రైతులకు బోనస్ పంపిణీ

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట గవరపేట మధ్యవీధిలో తిరుమల డెయిరీ పాల కేంద్రంలో 200 మంది పాడి రైతులకు సంక్రాంతి బోనసులు తిరుమల పాల కేంద్రం సూపర్‌వైజర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్.రమణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఆరు నెలలకొకసారి లీటరుకు రెండు రూపాయలు చొప్పున రైతుల పాలు సరఫరా బట్టి ఐదు, నాలుగు, మూడువేలు బట్టి ప్రతీ సంక్రాంతిని బోనస్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం ఏజేంట్ కొయిలాడ లోవలక్ష్మి పాల్గొన్నారు.



బోనసులు అందిస్తున్న సూపర్‌వైజర్ శ్రీనివాసరావు

పొల్యూషన్ మోసం

వాహనం మోడల్‌తోనే ధృవపత్రం




వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

చోడవరం, న్యూస్‌లీడర్:
వాహనాలకు పొల్యూషన్ తనిఖీల పేరిట మోసాలు జరుగుతున్నాయి. సాధారణంగా పొల్యూషన్ తనిఖీ ధృవపత్రాలను మొబైల్ తనిఖీ వాహనం ద్వారా వాహన సామర్థ్యాన్ని పరిశీలించి ధృవపత్రాలు అందజేస్తుంటారు. దీనికి గాను వాహనం ఇంజన్ ప్రారంభించి సైలెన్సర్ ద్వారా ఇంజన్ కాలుష్య తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే వెంకన్నపాలెం పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేసిన వాహనంతో పాటు పలు వాహనాలు కేవలం వాహనం ఫొటో తీసి దాని మోడల్‌ను బట్టి అంచనాపై కాలుష్య నిర్ధారణ ధృవపత్రాలను 50 రూపాయలకు అందిస్తున్నారు. కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పద్ధతి ప్రకారం కాలుష్యాన్ని నిర్ధారించి ధృవపత్రాలు అందజేయాల్సి ఉంది. రవాణాశాఖ అధికారులు, పోలీసులు తనిఖీలు చేసేటపుడు తప్పనిసరిగా కాలుష్య నిర్ధారణ సర్టిఫికేట్ చూపించాల్సి రావడంతో ప్రతీ వాహనదారుడు ఇలాంటి ధృవపత్రాలను తీసుకుంటున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు స్పందించి ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించి ధృవపత్రాలు అందించేవిధంగా చూడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

స్వయంభూ విఘ్నేశ్వరస్వామి తీర్థం

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజు

చోడవరం, న్యూస్‌లీడర్:
మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం భోగి పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేకువ జామునే లేచి నలుగురాసుకొని స్నానాలు చేసి పెద్దపెద్ద భోగిమంటలు వేసి సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు జరుపుకున్నారు. పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో విఘ్నేశ్వరస్వామి తీర్థం సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు చేతులమీదుగా పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయం వద్ద తీర్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ చేకూరి రాజు, ఈవో ఎస్‌వీపీ సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, ఎస్‌వి మాధవ, పలువురు భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల వితరణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: సంక్రాంతి సందర్భంగా వడ్డాది పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు వార్డు సభ్యుడు, స్థానిక పిహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మందాల గోవింద తన స్వంత నిధులతో పది మందికి యూనిఫాం (ఖాకీ) దుస్తులను,స్వీట్లు శనివారం వితరణగా అందజేశారు. తలారి శంఖర్ పాల్గొన్నారు.

మంచు కమ్ముకుంది చలి తగ్గింది

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:
సంక్రాంతి పండగ ప్రారంభం రోజునే భోగి పండగతో చలి తగ్గుతున్న చలి తగ్గినా మంచు ముసుగులో గ్రామాలు ఆహ్లాదంగా కనిపించాయి. చుట్టూ భోగి మంటలు వెలుగుతున్నా చుట్టూ మంచు కురుస్తున్న వాతావరణంతో గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చూసి ప్రజలు ఆనందించారు. ఏజెన్సీ ప్రాంతాలలో మంచుకోసం విన్నారే తప్ప ప్రత్యేకంగా చూడలేదని, అటువంటి దర్శనం భోగినాడే కలిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పది గంటల వరకు మంచు తెరల నుంచి సూర్యుడు రాలేదు. దీంతో తెల్లవారే వాహనాలపై ప్రయాణించే వాహనదారులు లైట్లు వేసుకొని చాలా నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది.

దేవాలయం వద్ద ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న దృశ్యం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: భోగి ముందురోజు పలు దేవాలయాల వద్ద సాంప్రదాయబద్ధంగా రంగురంగుల సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రకరకాల ముగ్గులు వేశారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల రామాలయం వద్ద ముగ్గులు వేసి మహిళా విజేతలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, సమరసతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ మళ్ల కొండబాబులు విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రచారక్ ఆడారి గంగాధర్, కర్రి జానకీరామ్, మున్సిపల్ కౌన్సిలర్ మళ్ల శైలజ పాల్గొన్నారు.

భోగలింగంనాయుడు తీర్థ మహోత్సవం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్:
పట్టణంలో మాజీ పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ కీర్తిశేషులు దాడి భోగలింగం నాయుడు తీర్థ మహోత్సవం ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘానికి రెండు పర్యాయాలు ఎన్నికై పట్టణ ప్రజలకు సేవలందించారు. భోగలింగనాయుడు హయాంలో పట్టణాన్ని ప్రణాళికతో పరమేశ్వరి పార్కు పరిసర ప్రాంతాలలో నేడు పెద్ద రోడ్లగా తీర్చిదిద్దారంటే ఈయన ఘనతేనని అన్నారు. ఈ సంక్రాంతి పర్వదినాన్ని ఇటువంటి పెద్దల తీర్థాలు జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కొణతాల శ్రీనివాసరావు, దాడి ఈశ్వరరావు, ఎస్ఎం నాయుడు, మళ్ల రమేష్, అప్పలరాజు, మధు, వేణు పాల్గొన్నారు.



దాడి భోగలింగంనాయుడు విగ్రహం